RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 132, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 23 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు



తమ షరతులు ఒప్పుకోకపోతే గాజాను నాశనం చేస్తామన్న ఇజ్రాయెల్

బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలు వీడాలని హమాస్‌కు అల్టిమేటం



## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్
- కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్
- యూరియా కోసం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు వేసేవారని వెల్లడి

# 'ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం'..

## అవినీతిపై సరికొత్త అస్త్రం..

- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని మోదీ
- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం




ఢిల్లీ: అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ

రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదుపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

మిగతా.. 2లో

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను

# తొలగించే బిల్లు..

## కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

జైల్లో ఉన్న మంత్రులను తొలగించేందుకు కేంద్రం కొత్త బిల్లులు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వల్లే ఈ చట్టాలు తేవాల్సి వచ్చిందన్న అమిత్ షా

కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే ఈ బిల్లులు అవసరం అయ్యేవి కాదని స్పష్టం

జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న

రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య

ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన

ఢిల్లీ: తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలతో జైలు పాలైన ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు లేదా రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుల వెనుక ఉన్న అసలు కారణాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన ఉదంతం కారణంగానే ఈ బిల్లులను తీసుకురావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ కేజ్రీవాల్ అరెస్ట్ అయిన వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఉంటే, ఈ రోజు ఈ మార్పులు అవసరం అయ్యేవి కావని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో జరిగిన మనోరమ న్యూస్ కాన్క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం



మిగతా.. 2లో



## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ
- దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు

## 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి..

## ప్యాకేజీలు పునఃసమీక్షించాలి



31 అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' బంద్

ప్రభుత్వానికి నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ అల్టిమేటం

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓకు తన్వా నోటీసు

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు



చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు

చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన

ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ

## కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకణ

విచారణను నాలుగు వారాలకు వాయిదా

పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశం

హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..




హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరించింది. ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను మిగతా.. 2లో

# ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి మిగతా.. 2లో



## తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

- యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలి

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

దేశంలో ఇలాంటి ఘటనలకు ఏ నాయకుడూ రాజీనామా చేయలేదన్న సిద్ధరామయ్య





## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

- ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం
- ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం
- తొలి దశలో 9 జిల్లాలకే పరిమితం
- విజయనగరం, విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లో పంపిణీ

# చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

చైనా: చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు. వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

# గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు

ఇజ్రాయెల్ : హమాస్ తమ షరతులకు అంగీకరించకపోతే గాజా నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తామని ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలను వదిలేయాలనే తమ డిమాండ్లను ఒప్పుకోని పక్షంలో గాజా నగరాన్ని గతంలో నాశనం చేసిన రఫా, బీట్ హనూన్ నగరాల మాదిరిగా మారుస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. గాజాలో భారీ సైనిక చర్యకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "త్వరలోనే గాజాలోని హమాస్ హంతకులు, రేపిస్టుల తలలపై నరక ద్వారాలు తెరుచుకుంటాయి. బందీలందరినీ విడిచిపెట్టి, నిరాయుధులుగా మారే మా షరతులకు వారు అంగీకరించే వరకు ఇది కొనసాగుతుంది" అని రక్షణ మంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఒకవేళ హమాస్ ఒప్పుకోకపోతే, వారి రాజధాని అయిన గాజాను గతంలో జరిగిన ఆపరేషన్లలో నేలమట్టమైన రఫా, బీట్ హనూన్ నగరాల వలే మారుస్తామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు సైన్యానికి అధికారం ఇస్తానని ప్రకటించిన మరుసటి రోజే రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో మిగిలిన బందీలందరినీ విడిపించేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని నెతన్యాహు ఆదేశించారు. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం, హమాస్ స్థావరాలను నాశనం చేయడంతో పాటే బందీల విడుదల ప్రక్రియ కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ప్రారంభంలో గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ఆపరేషన్ కోసం సుమారు 60,000 మంది రిజర్విస్టులను సైన్యంలోకి తీసుకునేందుకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. "హమాస్‌ను ఓడించడం, మన బందీలను విడిపించడం అనే రెండు అంశాలు కలిసే జరుగుతాయి" అని నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. మరోవైపు, మధ్యవర్తులు ప్రతిపాదించిన తాజా కాల్పుల విరమణ ఒప్పందానికి హమాస్ ఈ వారం మొదట్లోనే అంగీకారం తెలిపింది. అయితే, దీనిపై ఇజ్రాయెల్ నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. బందీలను దశలవారీగా విడుదల చేయాలనేది తాజా ప్రతిపాదన కాగా, ఇజ్రాయెల్ మాత్రం అందరినీ ఒకేసారి విడిచిపెట్టాలని పట్టుబడుతున్నట్లు ఏఎఫ్‌పీ నివేదిక పేర్కొంది. గాజాలో యుద్ధాన్ని విస్తరించాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికపై అంతర్జాతీయంగా, దేశీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ఎక్కువ మంది సాధారణ పౌరులతో సహా 1,219 మంది మరణించారు. అప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 62,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# శునక ప్రేమికుల విజయం.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: మొత్తానికి జంతు ప్రేమికులు విజయం సాధించారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడి నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది. అయితే, ఈ నిబంధన అన్ని కుక్కలకు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. రేబిస్ వ్యాధితో బాధపడుతున్న కుక్కలను, ప్రజలపై తీవ్ర దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి వాటిని వేరు చేయాలని పేర్కొంది. ఇలాంటి ప్రమాదకరమైన కుక్కలకు కూడా రోగనిరోధక టీకాలు వేయాలని, కానీ వాటిని జనావాసాల్లోకి తిరిగి వదలకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెల్టర్లలోనే ఉంచి సంరక్షించాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. గత ఆగస్టు 8న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొంత గందరగోళానికి దారితీయడంతో, తాజా సవరణలతో స్పష్టత నిచ్చింది. ఈ కొత్త మార్గదర్శకాలు ప్రజా భద్రతతో పాటు మూగజీవాల సంరక్షణను కూడా సమతుల్యం చేసేలా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. "సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు" అని కేటీఆర్ తెలిపారు. "పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని" కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని" అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. "జై కిసాన్.. జై కేసీఆర్" నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.

# తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీర చేయనున్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు నిర్ణయించింది. పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయి. స్పెషాలిటీ వైద్య సేవలు.. పల్లెలకు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

# తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

తిరుమల: తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్నమయ్య భవన్‌లో తితిదే ఈవో జె.శ్యామలరావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమలలోని అన్ని గదులలో విద్యుత్ పనులు, ఇతర రిపేర్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులు వేచి ఉండే సమయం ఎక్కువగా ఉన్నందున మరో ప్రాంతంలో కూడా అన్న ప్రసాద కేంద్రం ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని సూచించారు. రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. తిరుమలలోని హోటళ్లలో భక్తులకు సంప్రదాయ భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తకుండా ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

మొదటి పేజి తరువాయి

అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని గుర్తుచేశారు. "ఒక ముఖ్యమంత్రి జైల్లో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారా? ఇది ఎలాంటి చర్చో నాకు అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా నైతికతకు సంబంధించిన ప్రశ్న" అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, జైలుకు వెళ్లిన వారు కూడా పదవుల్లో కొనసాగుతారని ఎవరూ ఊహించి ఉండరని ఆయన అభిప్రాయపడ్డారు. తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై వరుసగా 30 రోజుల పాటు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉన్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యాక, రాజీనామా చేసేందుకు నిరాకరించిన విషయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఒక ముఖ్యమంత్రి జైలు నుంచి పాలన సాగించిన ఘటన జరిగింది. మరి రాజ్యాంగాన్ని సవరించాలా, వద్దా? గతంలో బీజేపీ ప్రభుత్వాలు కూడా అధికారంలో ఉన్నాయి, కానీ మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ నైతికతను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండింటిపైనా ఉంటుందని ఆయన అన్నారు.

# ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

# జగన్ 2.0 అంటే ఏంటో కూటమికి చూపిస్తాం: రోజా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈవీఎంల అవకతవకల వల్లే అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దొంగ దెబ్బ తీసిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు 'జగన్ 2.0' అంటే ఏంటో కూటమి నేతలకు రుచి చూపిస్తామని ఆమె హెచ్చరించారు. అనకాపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందించలేకపోతోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం పక్కన పెట్టి, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె మండిపడ్డారు. "ఈసారి ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరగడం వల్లే కూటమి గెలిచింది. కానీ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మాకు కచ్చితంగా అవకాశం ఇస్తారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడుతుంది. ఇప్పుడు మాపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారందరూ భవిష్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకుంటారు" అని రోజా హెచ్చరించారు.

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

కర్ణాటక : ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇలాంటి విషాదకర ఘటనలు జరిగినప్పుడు ఏ నాయకుడూ బాధ్యత వహించి రాజీనామా చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ప్రతిపక్ష నేత ఆర్. అశోక నేతృత్వంలో బీజేపీ, జేడీ(ఎస్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ఈ ఘటనపై ప్రకటన చేసిన సిద్ధరామయ్య, ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. "గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో 162 మంది, రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో 250 మంది, ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయా సమయాల్లో బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అప్పుడు ఎవరైనా బాధ్యత తీసుకున్నారా? రాజీనామా చేశారా?" అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో జరిగిన ఘటనలను కూడా ఆయన ఉదహరించారు. ఘటన జరిగిన రోజు తాను ఏం చేశారో వివరిస్తూ, "నా 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి విషాదం చూడలేదు. ఈ ఘటన నన్ను ఇప్పటికీ కలచివేస్తోంది. ఆ రోజు సాయంత్రం 5:30 గంటల వరకు మరణాల గురించి నాకు తెలియదు. లండన్ నుంచి వచ్చిన మనవడిని తీసుకుని విధానసౌధ వద్ద ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి వెళ్లాను. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయాను" అని సిద్ధరామయ్య తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడుతూ, "ఈ ఘటనపై వెంటనే మేజిస్టీరియల్ విచారణకు, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ విచారణకు ఆదేశించాం. ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను సస్పెండ్ చేశాం. అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేసును సీఐడీకి అప్పగించాం. కేవలం క్షమాపణ చెబితే న్యాయం జరగదు, చర్యలు తీసుకుంటేనే జరుగుతుంది. మా బాధ్యతలను మేము నిర్వర్తించాం" అని స్పష్టం చేశారు. అయితే ముఖ్యమంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు సంతృప్తి చెందలేదు. "అసలు అనుమతి లేని కార్యక్రమానికి ప్రభుత్వం ఎలా ఒప్పుకుంది? ఉపముఖ్యమంత్రి శివకుమార్ అక్కడకు ఎందుకు వెళ్లారు?" అని ప్రతిపక్ష నేత అశోక ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి తనకు ఆ విషయం తెలియదని బదులిచ్చారు. కార్యక్రమాన్ని 10 నిమిషాల్లో ముగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకే తాను అక్కడికి వెళ్లానని డీకే శివకుమార్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడానికి నిరాకరించి, కేవలం విచారం మాత్రమే వ్యక్తం చేయడాన్ని ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అశోక ప్రకటించారు. దీంతో బీజేపీ, జేడీ(ఎస్) ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## 'ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం'..

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

హైదరాబాద్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టును కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. రాంచందర్ రావును, పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది అరెస్టులు కాదని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాగా, జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ నేడు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది: షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోడీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

# కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజి తరువాయి

ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు.. ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కేసీఆర్, హరీష్ ఇద్దరూ ఎమ్మెల్యేలు కాబట్టి అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరఫున ఏజీ చెప్పుకొచ్చారు.

హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. శుక్రవారం వాదనల్లో భాగంగా.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టుకు ఏజీ వివరించారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కాపీ రూపకంగా అందజేశారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో కమిషన్ నివేదికను వెబ్‌సైట్లలో పెట్టడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో వెబ్‌సైట్‌లలో నివేదిక ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది.

గురువారం జరిగింది ఇదే..

ఇదిలా ఉండగా.. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వేసిన పిటిషన్లపై నేడు మరోసారి తెలంగాణ హైకోర్టులో విచారణ చేపట్టింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ విచారణ చేపట్టారు. ఇక, వీరిద్దరి పిటిషన్లపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక ప్రశ్నలు సంధించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించాలని నిర్ణయించినప్పుడు మీడియా భేటీలో ఎందుకు బహిర్గతం చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అధికారికంగా నివేదికను మీడియాకు అందజేశారా?. మీరు విడుదల చేయకుంటే మీడియాకు కాపీ ఎలా వచ్చింది? అసెంబ్లీలో చర్చించారా?.. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే ఉద్దేశం ఉందా?.. అని అడిగింది. కమిషన్ నివేదికను అధికారికంగా విడుదల చేయలేదని, అసెంబ్లీలో ఇంకా చర్చించలేదని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి బదులిచ్చారు. ప్రధాన న్యాయమూర్తి అడిగిన వివరాలతో పూర్తి స్థాయి కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా వేసింది.

# 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. ప్యాకేజీలు పునఃసమీక్షించాలి

హైదరాబాద్: పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించని పక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) తెలిపింది. గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు గురువారం నోటీసు పంపించినట్లు తన్హా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, ఈ పరిస్థితుల్లో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని పేర్కొన్నారు.

### రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు

ఆరోగ్యశ్రీ పథకం కింద రాష్ట్రంలో 471 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు సమాచారం. 2023 డిసెంబర్ 8వ తేదీ వరకు రూ.723.97 కోట్ల మేర బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల సగటున రూ.100 కోట్లకు తగ్గకుండా చెల్లింపులు చేస్తూ వస్తున్నట్లు ఆరోగ్యశాఖ చెపుతోంది. ఈ నేపథ్యంలో గత జూన్ 9 నాటికి బకాయిలు రూ.981 కోట్లకు చేరాయి. తాజాగా ఈ బకాయిలు రూ.1,000 కోట్లకు పైగానే పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేష్ వివరించారు.

### గత జనవరిలో సేవలు నిలిపివేత

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో గత జనవరిలో వైద్య సేవలను నిలిపివేస్తూ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం స్పందించి రూ.117 కోట్లు విడుదల చేసింది. అయితే అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆక్షేపిస్తూ తాజాగా మరోసారి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

## "బాలానగర్ కిరణ వర్తక సంఘం" ఆధ్వర్యంలో "మార్వారీ గో-బ్యాక్" నిరసన - ఆపై అరెస్ట్..



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఆగస్టు 22, 2025.: బాలానగర్ స్థానిక వ్యాపార వర్గాలలో పెరుగుతున్న ఉద్రిక్తతలను ఎత్తిచూపుతూ, ఆర్య వైశ్య సమాజానికి చెందిన బాలానగర్ విభాగం శుక్రవారం "మార్వారీ గో-బ్యాక్" నినాదని ప్రతిధ్వనిస్తూ నిరసనను నిర్వహించింది. స్థానిక ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధిరాములు నిర్వహించిన ఈ ర్యాలీలో, సభ్యులందరూ తమ వ్యాపారాలను మూసివేసి ఐక్యత, మద్దతును ప్రదర్శించారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు త్వరితగతిన శాంతిభద్రతలను కాపాడటానికి ఎ. శంకర్, గోగికర్ బాల్‌రాజ్, బి. శేఖర్, టి. జయకుమార్, పి. బాలకృష్ణ, ఆర్. వెంకటేష్, డి. శివ రామ్ ప్రసాద్ వంటి అనేక మంది ఆర్య వైశ్య సంఘం సభ్యులను ముందస్తు చర్యలో భాగంగా అరెస్టు చేశారు. స్థానిక వ్యాపార మరియు వాణిజ్య కార్యకలాపాలలో మార్వారీ వ్యాపారుల ఆధిపత్యానికి ప్రతిస్పందనగా ఈ ప్రదర్శన నిర్వహించినట్లు ఆర్య వైశ్య సంఘం బాలానగర్ ప్రతినిధి యెర్రామ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక వ్యాపారాలను రక్షించే విధంగా తెలంగాణేతర నివాసితులు రాష్ట్రంలో భూమిని సేకరించకుండా నిరోధించే చట్టాన్ని తీసుకురావాలని "బాలానగర్ కిరణ వర్తక సంఘం" డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. అంతేకాకుండా, గుజరాతీ, రాజస్థానీ వ్యాపారుల నుండి వస్తువులను బహిష్కరించాలని తెలంగాణ నివాసితులను వారి నుండి సహాయాన్ని నిలిపివేయాలని ఆ ఆర్య వైశ్య సంఘం పిలుపునిచ్చింది. "ఇది ప్రతి మార్వారీని తిరిగి వెళ్లిపోమని అనడం కాదు" అని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. "చిన్న వ్యాపారుల ఖర్చుతో మా వనరులను దోపిడీ చేయడాన్ని మాత్రమే మేము వ్యతిరేకిస్తున్నామని అయన స్పష్టం చేశారు. 5 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాలు, ప్రదేశాలలో బయటి వ్యక్తులు వ్యాపారాలు ప్రారంభించకుండా ప్రభుత్వం నిర్ధారించాలి వారు డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం స్వామివారికి విశేష పూజలు చేశారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధి కి కేరాఫ్ మంత్రి తుమ్మలే : పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా అభివృద్ధి కి కేరాఫ్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్క్ నిత్యం ప్రతి చోట ఉంటుంది అని 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44 వ డివిజన్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు మేరకు 44 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చేతుల మీదుగా మూడు ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమమే కూటమిపాలన కర్తవ్యం

పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కొత్తపేటలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకుఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి టిడిపి సీనియర్ నాయకులు రామనాథం నాయుడు మాట్లాడుతూ మహిళల సంక్షేమమే కూటమిపాలన కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునికృష్ణమ నాయుడు, టిడిపి నాయకులు గోపి నాయుడు, రాజగోపాల్ నాయుడు, అన్నా స్వామి, సురేంద్ర,ఆంజనేయులు, చిన్నబ్బనాయుడు, పరంధామనాయుడు, జయచంద్ర నాయుడు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెర్టిలేజర్ షాపులను తనిఖీ చేసిన ఎస్ఐ రామారావు

### నకిలీ మందులు ఎక్కడ ఇస్తే చట్టపరంగా చర్యలు




వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలో పలు పెర్టిలైజర్ షాపులను శుక్రవారం వైరా ఎస్ ఐ పి రామారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి రామారావు పెర్టిలేజర్ షాపు లో నిర్వాహకులతో మాట్లాడుతూ నకిలీ మందులు అమ్మవద్దని, రైతులు మందులు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా వారికి బిల్ ఇవ్వాలని అన్నారు . యూరియా కొరతను సృష్టించి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు అని అన్నారు . ఎరువులు కొనేటప్పుడు రైతులకు ఒకదానికొకటి లింక్ పెట్టి అమ్మ వద్దు అని అలా అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .రైతుల పట్ల మర్యాదతో ఉండి వారికి మందులు తిసుకోన్న తర్వాత తప్పనిసరిగా బిల్లివ్వాలని ఆదేశించారు .నాసిరకం కంపెనీ మందులను మార్కెట్లోకి తీసుకొచ్చి ఎవరైనా వ్యక్తులు అమ్మితే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవు అని హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపడుతుందని ఉన్నారు. ప్రతిరోజు స్టాక్ బోర్డు మీద వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు.

## మహిళల సంక్షేమమే కూటమిపాలన కర్తవ్యం



పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కొత్తపేటలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకుఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి టిడిపి సీనియర్ నాయకులు రామనాథం నాయుడు మాట్లాడుతూ మహిళల సంక్షేమమే కూటమిపాలన కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునికృష్ణమ నాయుడు, టిడిపి నాయకులు గోపి నాయుడు, రాజగోపాల్ నాయుడు, అన్నా స్వామి, సురేంద్ర,ఆంజనేయులు, చిన్నబ్బనాయుడు, పరంధామనాయుడు, జయచంద్ర నాయుడు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు స్వాధీనం గోశాలకు తరలింపు

### వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు





వైరా, నేటి శుభోదయ ::: వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా హనుమాన్ జంక్షన్ నుంచి ఖమ్మం కు మినీ వ్యాన్ లో తరలిస్తున్న 8 గోవులనుఎస్సైలు పి.మారావు,పవన్ కుమార్ లు పట్టుకున్నారు వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న గోవులను స్వాధీనం చేసుకొని వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు చేసారు పట్టుకున్న గోవులను టేకులపల్లి గోశాలకు పోలీసులు తరలించారు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గోవులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు స్థానికుల సమాచారం మేరకు గోవులు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ మండల అధ్యక్షుడిగా గుగులోత్ అనిల్ నాయక్



కారేపల్లి, నేటి శుభోదయ ::: అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏఐబీఎస్ఎస్) మండల అధ్యక్షుడిగా భాగ్యనగరండాకు చెందిన గుగులోత్ అనిల్ నాయక్ ను, జిల్లా అధ్యక్షులు భూక్య రాంకిషోర్ నాయక్ నియమించారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనిల్ నాయక్ నియామక పట్ల రాష్ట్ర కార్యదర్శి అజ్మీర వీరన్న నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) :ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తో పాటు ఆలయ అర్చకులు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని వారి స్వగృహంలో శుక్రవారం కలసి ఆహ్వానించారు. ఈనెల 27 నుంచి వచ్చేనెల 16 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టీడీపీ సీనియర్ నాయకులు మణినాయుడుతో పాటు పలమనేరు నాయకులు ఉన్నారు. అదేవిధంగా ప్రముఖ బోయకొండ ఆలయ ఈవో ఏకాంభరం సైతం మర్యాద పూర్వకంగా కలసి అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో కార్మికులకు 25 కేజీల బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్




కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 22 నేటి శుభోదయ: జగ్గంపేట లో స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం లో శ్రీ శక్తి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాలకు సంబంధించిన 1740 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఆటో కార్మికులకు చిరు సహాయం అందించాలని ఈ కార్యక్రమం తీసుకున్నానని అన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రభుత్వం ద్వారా మూడు సెంట్లు ఇళ్ల స్థలం అందించడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులకు ఆటోలు నిలుపుదల చేసుకునేందుకు స్థలం, ఆఫీసు ఏర్పాటు చేసుకోవడానికి కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు జ్యోతుల నవీన్ ఇస్తున్న ఈ సాయం తాత్కాలిక ఉపశమనం అని మీకు ప్రభుత్వ ద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మీకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట గోకవరం రోడ్డులోని మినీ ఇండస్ట్రియల్ పార్కులో అర్హులైన వారికి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తానని నీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుంటానని ఎమ్మెల్యే నెహ్రూ హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, పో తుల మోహనరావు, మారిశెట్టి భద్రం, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, సొసైటీ చైర్మన్ లు, క్లస్టర్ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ పునరుద్ధరణ గోడపత్రిక ఆవిష్కరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని పి ఆర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ధర్నా గోడ ప్రతులను పి ఆర్ టి యు రఘునాథపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ రఘునాథపాలెం ప్రధానోపాధ్యాయులు మల్లెల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ హెచ్ రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర సోమ్లా, లింగం సతీష్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవరావు, తూమాటి సైదుబాబు, జిల్లా బాధ్యులు డి వినోద్, పిఆర్టియు కుటుంబ సభ్యులు నరసయ్య, ఆంజనేయులు, పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో యూరియా కొరతకు ప్రధాని మోదీ బాధ్యత వహించాలి

### నల్లమల వెంకటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రధాని మోదీ అనాలోచిత నిర్ణయం వల్ల దేశం లో యూరియా కొరత ఏర్పడింది అని సంయుక్త కిసాన్ మోర్చా ( నాన్ పొలిటికల్) జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అగ్రి హార్టికల్చర్ సొసైటీ ప్రధాన సలహాదారులు నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రైతులు అవసరానికి మించి యూరియా వాడుతున్నారని చెబుతూ,దేశంలో యూరియా వాడకం పట్ల రైతులకు ఎలాంటి అవగాహన కల్పించకుండా యూరియా వాడకాన్ని సగానికి సగం తగ్గించాలని కోరుతూ ప్రధాని మోదీ కేవలం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి రాష్ట్రాలకు కేటాయించిన కేటాయింపు లలో 30 శాతం తగ్గించి సరఫరా చేయడం వలన ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్రం లో రైతుల ఆందోళన ను దృష్టిలో పెట్టుకొని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఎప్పటి కపుడు సమీక్షలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ రైతులకు అండగా నిలబడడం హర్షణీయం అని తెలిపారు. మన రాష్ట్రంలో ఋతుపవనాలు ముందుగా రావడం వల్ల రైతులు సాగు కూడా ముందుగానే ప్రారంభించడం జరిగింది. ఈ నెలలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో యూరియా వినియోగం కూడా అధికం ఉంటుంది అని తెలిపారు. యూరియా కొరత ను బూచి గా చూపించి మీ రాజకీయ ప్రయోజనాలకు మా రైతులను వాడుకొనే ప్రయత్నం చేస్తు రైతులను మరింత ఆందోళనకు గురిచేయవద్దని కోరారు. కేంద్రం పై ఒత్తిడి తెచ్చి మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా ను రప్పించేందుకు ఢిల్లీ లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు మద్దతు తెలిపి 3 రోజుల క్రితం ఢిల్లీ లో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి జేపీ నడ్డా ఇచ్చిన హామీ మేరకు 62 వేల టన్నుల యూరియా ను రాష్ట్రానికి సరఫరా చేయించెందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వాడే రసాయనిక ఎరువుల లో కేంద్ర ప్రభుత్వం యూరియా ఒక్క దానికే అధిక సబ్సిడీ ఇస్తున్నందున మార్కెట్ లో తక్కువ ధరకు దొరుకుతున్న యూరియా ను కొంత మంది రైతులు అవగాహన లేక ఎకరాకు రెండు బస్తాలు వాడవలసిన నత్రజని ఎరువును నాలుగు ఐదు బస్తాలు వేస్తున్నారు అని చెప్పారు. యూరియా మోతాదు కు మించి వాడడం వలన చీడ పీడలు పెరిగి పెస్టిసైడ్స్ వాడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది దీని వలన నేల నీరు పర్యావరణం దెబ్బతింటుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులు దృష్టి సారించి, అందరి రైతుల పొలాలలో భూసార పరీక్షలు నిర్వహించి ద్రవపదార్థ నానో యూరియా తో పాటు సేంద్రియ ఎరువులు వాడే విధంగా రైతులకు సిఫార్స్ చేయాలని కోరారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి పూజలు



పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలోమాస శివరాత్రి సందర్భంగా కలశస్థాపన, నవగ్రహ శాంతి, రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా బాలి రెడ్డి గారి పల్లికి చెందిన నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు చిన్నారి ప్రణవ్ రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు

### పనుల జాతర-2025 కార్యక్రమంలో పూర్తయిన పనులు ప్రారంభించి, గ్రామసభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు. అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు.





ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు. గ్రామంలో సమస్యలు, పారిశుధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట మండలంలో పనుల జాతర 2025 ఘనంగా ప్రారంభం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలో పనుల- జాతర 2025 కార్యక్రమం శుభారంభం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీమతి రమాదేవి గారు పాపిరెడ్డి గూడ గ్రామంలోని రైతు కటికే హనుమంతు పశువుల పాక షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా సంగేము గ్రామ పంచాయతీ పరిధిలో 10 శాతం భూమిలో డెన్స్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ కిష్టయ్య, ఏపీవో శ్రీ అజీజ్, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామపంచాయతీలో పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ కింద కొత్త పనులు చేపట్టడమే కాకుండా, గ్రామ సభల ద్వారా గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతోంది. ఈ పనుల జాతర 2025 ద్వారా గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, రైతు సంక్షేమం లక్ష్యాల సాధనకు ప్రభుత్వ కట్టుబాటును మరోసారి స్పష్టంగా తెలియజేసింది.

## క్రీడా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి : దేవి



హైదరాబాద్, ఎల్‌బీ స్టేడియం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ ఏటీఎస్ ) ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ల ప్రతిభను అభినందించారు. ఆమె మాట్లాడుతూ "ఖమ్మం జిల్లా నుండి వెలువడుతున్న యువ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. ఈ ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్యక్రమంలో రాష్ట్ర టెబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి, నాగేందర్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ ఫర్ లైఫ్ సభ్యులు నరేష్ రెడ్డి శ్రీధర్, రాము, దీపేష్ సింగ్ పాల్గొన్నారు. అధ్యక్షులు బాలసాని విజయ్, కార్యదర్శి సాంబమూర్తి, సభ్యులు పరిటాల చలపతి, షేక్ మజర్, రెడ్డి సాయి శివ వారి కృషి ఖమ్మం ఆటగాళ్ల విజయానికి పునాది అని అభినందించారు.

## జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ,ఏలూరు, నేటి శుభోదయ ::: కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాలదివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## మార్వాడీలు తమ ఉపాధిని దెబ్బతీస్తున్నారు



ఆమనగల్లు,ఆగస్ట్22(నేటి శుభోదయ): తెలంగాణలో ఆగస్టు 22న ఓయూ జేఏసీ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆమనగల్లు పట్టణ వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా బంద్ ను పాటించి తమ సంఘీభావాన్ని తెలిపారు.తాజాగా మోండా మార్కెట్‌లో మార్వాడీలు దళితుడిపై దాడి చేయడాన్ని ఖండిస్తూ ఓయూ జేఏసీ బందుకు పిలుపునిచ్చింది. ఆగస్టు 18న మార్వాడీలకు వ్యతిరేకంగా ఆమనగల్లు ప్రాంత వ్యాపారస్తులందరూ బందుకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.ఇప్పుడు మరోసారి ఆగస్టు 22న తెలంగాణ అంతటా బంద్ కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమనగల్లు స్థానిక వ్యాపారస్తులు మాట్లాడుతూ గుజరాత్,రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు తెలంగాణకు వలస వచ్చి ఇక్కడి ప్రధానంగా కులవృత్తుల,స్థానిక వ్యాపారస్తులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ప్రధానంగా ఆమనగల్లు పట్టణంలో వ్యాపారం చేసే మార్వాడీలు నాసిరకం వస్తువులను ప్రజలకు అందిస్తున్నారని,అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశం లేకుండా వారి దుకాణాల్లో వారికి సంబంధించిన గుజరాతీలను పనిలో పెట్టుకుంటారని దీంతో వారు ఆర్థికంగా వెనకబాటుకు గురయ్యే అవకాశం ఉందన్నారు.ఇంక వారు మాట్లాడుతూ ఆమనగల్లు పట్టణంలో ఇప్పటికే ఉన్న మార్వాడి దుకాణాల ద్వారా తమ ఉపాధి కోల్పోతున్నామని,ఇకపై ఏ ఒక్క కొత్త మార్వాడి షాపు పెట్టినా ఊరుకోమని హెచ్చరించారు.మార్వాడీలు తమ సొంత రాష్ట్రాలైన గుజరాత్,రాజస్థాన్ రాష్ట్రాలకు వెళ్లిపోవాలని మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ వారిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు,అంకం సత్యం,గుజ్జరి ప్రవీణ్,సుధీర్,రచ్చ రామకృష్ణ,రమేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.




## యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులోకి తేవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

### స్థానిక సంస్థల పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం : సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికలకు ముందు రైతు రాజ్యం, రైతుల్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తామని హామీలు ఇచ్చి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులకు మొండి చేయి చూపిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. రైతుకు లాభం లేకపోగా నష్టం చేసే చర్యలు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. యూరియా కోసం రైతులు సొసైటీ దగ్గర బారులు తీరి నిలుచున్నారని అయినా యూరియా దొరకట్లేదని, కార్పొరేట్ సంస్థలతో మిలాఖత్ అయిన ప్రభుత్వాలు రైతులను అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు. వెంటనే అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరపున సిపిఎం ఆందోళన చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ గ్రామ గ్రామాన స్థానికంగా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్యూర్ అయిందని ఆమె అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, మల్లెల సనుమంతరావు ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, డివిజన్ నాయకులు తోటకూర రాజశేఖర్, గంగాధర్, వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, సుమతి, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ముమ్మరంగా చవితి ఏర్పాట్లు

### విగ్రహాల కొనుగోలులో నిర్వాహకుల నిమగ్నం

### భారీగా పెరిగిన వినాయక ప్రతిమల ధరలు

### మట్టి విగ్రహాల వైపు ముగ్గు చూపుతున్న యువత

వైరా,నేటి శుభోదయ ::: వినాయక చవితి మరో ఐదు రోజులు మాత్రమే ఉన్నది ఈనెల 27 పండుగకు నిర్వాహకులు మండపాల నిర్మాణం తదితరఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు ఇదే సమయంలో గణేష్ విగ్రహాలను ముందస్తుగానే కొనుగోళ్లతో వైరాలో



సందడి వాతావరణం కనిపిస్తోంది గత ఏడాది కంటే ప్రస్తుతం



మార్కెట్లో విగ్రహాల ధరలు రెట్టింపు అయ్యాయి ముందుగానే విగ్రహాలను ఎంపిక చేసుకొని అడ్వాన్స్ చెల్లిస్తే కొంత ధరలు తగ్గుతాయి అన్న భావనలో చాలామంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు వైరా మండల కేంద్రంలోమధిర రోడ్డు తల్లాడ రోడ్డు శాంతినగర్ పలు ప్రాంతాల్లో కొన్ని నెలల క్రితం రాజస్థాన్ నుండి వచ్చిన కళాకారులు ఇక్కడే ఉండి వినాయకులను సిద్ధం చేశారు విగ్రహాల అమ్మకానికి సిద్ధంగా ఉండగా ఈసారి యువత మట్టి విగ్రహాల పైపు ఆసక్తి చూపుతున్నట్లు అమ్మకం దారులు చెబుతున్నారు కానీ మట్టితో చేసే భారీ విగ్రహాలు వినూత్న రీతిలో ఉన్నవి లేకపోవడంతో కొంత నిరాశ గురవుతున్నారు అని తెలిపారు వైరాలు విగ్రహాల అమ్మకానికి ఉన్నాయని రూ నాలుగు వేల నుంచి పదివేల వరకు ధరలు ఉన్నాయని తెలిపారు .మట్టి గణపతులు మేలు కానీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన లంభోదరుడు విగ్రహాలు ఆకర్షణమైన రంగులతో రూపుదిద్దుకుంటున్నాయి కానివి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతాయని నియంత్రణ మండలి పలు లయన్స్ క్లబ్ యువజన సంఘాలు పదేపదే చెబుతున్నారు మట్టి గణపతి మేలని వాటితో పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు కానీ ప్రజల్లో అంతగా మార్పు కనిపించడం లేదని అవగాహన లోపంతో నూటికి 70 శాతం పిఓపి విగ్రహాలే కొనుగోలు చేస్తున్నారు ఉదాహరణకు రెండేళ్ల క్రితం ఉన్న ఐదు అడుగుల విగ్రహం ఈ ఏడాది రూ 8 నుంచి రూ 10 వేల వరకు పెరిగాయి రంగులు డెకరేషన్ వస్తువులు ధరలు పెరిగిన కారణంగా భారం పెరిగిందని తయారుదారి పేర్కొంటున్నారు ఈ ఏడాది విగ్రహాలు విక్రయాలు తగ్గాయని గత ఏడాది నవరాత్రి ప్రారంభానికి ముందే విక్రయాలు పూర్తయ్యాయని ఈ ఏడాది మిగులుతాయి అని అనిపిస్తుందని ఖర్చులు పెరగడంతో ధరలు పెంచవలసి వచ్చిందని అమ్మకందారులు తెలిపారు మట్టి విగ్రహాలను పూజించాలి అని స్వచ్ఛంద సంస్థ వైరా లయన్స్ క్లబ్ గత 19 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజించాలని మండపం నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తూ ఈ దిశగా గణేష్ నవరాత్రులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పాటుపడేందుకు మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తున్నామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు మట్టి ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలని ప్రభుత్వ అధికారులు నియమ నిబంధన తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## 25,26 న ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: భూమిని నమ్ముకున్న వాడు ఎన్నటికీ చెడిపోడు అనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాలలో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బ్రతకటం ఒక శాపంగా పరిణమిస్తున్న రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికైనా వెనకాడమని పాలక పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు ఎంత చెబుతున్నా రైతులకు చేత నిచ్చేందుకు ఎన్నో కార్యక్రమాలు పథకాలు చేపడుతున్నామని చెబుతున్న రైతాంగ పరిస్థితుల్లో ఏమాత్రం మెరుగుదల కనపడకపోవడం బాధాకరమైన విషయం అని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ 25, 26, ఆగస్టు 2025న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులు ప్రతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించాలని, ఎం ఎస్ పి కి చట్టబద్ధత కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కలిసి పని చేస్తున్నదని రైతు వ్యతిరేక మూడు నా చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020లో సంవత్సరం పైగా ఢిల్లీలో ఎస్కేఎం ఆధ్వర్యంలో చరిత్రకమైన పోరాటం జరిగిందని. ఆ సందర్భంగా 1300 మంది రైతులు చనిపోయారని. పోరాట ఫలితాలు ప్రభుత్వం ఆ మూడు చట్టాలను రద్దు చేసుకున్నప్పటికీ, కార్పొరేట్ అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకొచ్చిందని దీనికి వ్యతిరేకంగా కూడా కలిసి పోరాడుతుందని నాగేశ్వరరావు అన్నారు. ఈ బహిరంగ సభకు కేచ్చల రంగారెడ్డి, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు. ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్. మహాసభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్. కేజీ రామచందర్. ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ విమల్ త్రివేది. టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ. ప్రముఖ అడ్వకేట్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కామ్రేడ్ టీ దామోదర్ రావు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ. ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాము. టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్. రామచందర్. శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొంటారు. సభానంతరం అరుణోదయ కళాకారులచే కళారూపాలు ఉంటాయి రైతాంగం అంతా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం. జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. పులుగుజ్జు వెంకటస్వామి. ఆరంపల్ల వెంకన్న. బానోత్ శంకర్. వడ్లమూడి వెంకయ్య.మీగడ సత్యం. నామ శ్రీను. గోపయ్య. బోసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం లో వచ్చే బహుళ అమావాస్య 'పోలాల అమావాస్య'

మంథని, ఆగష్టు-22 (నేటిశుభోదయ): ఈ పోలాల అమావాస్య వ్రతంకు ఎంతో విశిష్టత వుంది. సౌభాగ్యం కోసం, పిల్లల యోగ క్షేమాల కోసం, తమ కుటుంబంకోసం శ్రావణ అమావాస్యనాడు పోలాల అమావాస్య వ్రతం ఈ వ్రతమును ఆచరిస్తారు. శనివారం ఈ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఇది ప్రాంతాచారం. గ్రుహాచారం ఉన్నవారు పూజించే వ్రతం.



### పోలాల అమావాస్య పూజా విధానం:

పూజచేసే చోట శుభ్రంగా అలికి, వరిపిండితో ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, దానికి పసుపుకొమ్ము కట్టిన నాలుగుతోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుడికి పూజను చేయాలి. కందమొక్క దొరకని పక్షంలో కందపిలక పెట్టి పూజ చేసుకొనవచ్చును. తర్వాత మంగళగౌరీదేవిని కానీ, సంతానలక్ష్మిని కానీ ఆ కందమొక్కలోకి ఆవాహనచేసి షోడశోపచార పూజను చేయవలెను. తొమ్మిది పూర్ణం బూర్లు మరియు తొమ్మిది గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి. తదుపరి కథను చదువుకొని కథా అక్షతలను శిరస్సున ధరించాలి. ఆ తర్వాత కందమొక్కకు ఒక తోరాన్ని కట్టి, మరొకటి తను మెడలో కట్టుకుని, మిగిలిన తోరాన్ని సంతానం మెలలో కట్టాలి. సంతానం ఇంకా లేనివారు అక్కడ ఉన్న పిల్ల కందమొక్కకు సమర్పించ వచ్చును. అనంతరం ముత్తయిదువును పూజించి నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని, ఆమెకు వాయనంగా సమర్పించి దీవెనలు అందుకోవాలి. సంతాన క్షేమం కోసం స్త్రీలు ఆచరించే ఈ పూజలో పూర్ణం బూర్లు, గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నివేదిస్తారు. ఆడపిల్లకావాలనుకునేవాళ్ళు( ఉన్నవాళ్ళు) గారెలు సమర్పించాలి. మగపిల్లవాడు కావాలనుకునే వాళ్ళు బూరెలు (ఉన్నవాళ్ళు ) అమ్మవారికి సమర్పించాలి.



### పోలాల అమావాస్య వ్రత కధ:

పూర్వం పిల్లలమఱ్ఱి అనే గ్రామంలో సంతానరామావధానులు అనే స్మార్తపండితుడు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు మగపిల్లలు. అందరికీ పెళ్లిళ్ళయి, కోడళ్ళు కాపురానికి వచ్చారు. పెద్దకోడళ్ళు ఆరుగురికీ పిల్లలు పుట్టారు గానీ, చిన్నకోడలు సుగుణకు మాత్రం పిల్లలు పుట్టడం, వెంటనే చనిపోతూండడం జరిగేది. అలా ఆరుసార్లు జరిగింది. ఆ కారణంగా ఏ కోడలికీ ఆ ఆరు సంవత్సరాలూ 'పోలాల అమావాస్య వ్రతం' చేసుకోవడం కుదరలేదు. అందుచేత సుగుణంటే వారికి చాలా కోపం. సూటిపోటి మాటలతో బాధించేవారు. ఏడవ సంవత్సరం సుగుణ మరోసారి గర్భవతి అయింది. ఈ సారి సుగుణను పిలవకుండా వ్రతం చేసుకోవాలని పెద్దకొడళ్ళు నిర్ణయించుకున్నారు. సరిగ్గా శ్రావణ అమావాస్యనాడు సుగుణకు ప్రసవమై, మృతశిశువును కంది. ఈ సంగతి తోటికోడళ్ళకు తెలిస్తే తనను వ్రతానికి పిలవరని తలచి, చనిపోయిన బిడ్డను తన గదిలో దాచి, ఎవరికీ అనుమానం రాకుండా తన కడుపు దగ్గర చిన్న గుడ్డలమూట వుంచి తన తోటికోడళ్ళతో కలిసి 'పోలాల అమావాస్య వ్రతాన్ని' ఆచరించింది. ఆ తర్వాత తన ఇంటికి వచ్చి మరణించిన తన పుత్రుని ఎత్తుకుని కన్నీటితో స్మశానానికి వచ్చి, గతంలో తన పుత్రుల సమాధుల దగ్గర కూర్చుని, కన్నీరు మున్నీరుగా విలపించ సాగింది. అప్పటికి బాగా చీకటి పడింది. ఆ సమయంలో గ్రామ సంచారానికి బయలు దేరిన పోలాలమ్మదేవి, సుగుణ దగ్గరకు వచ్చి 'ఎందుకు రోదిస్తున్నావు' అని అడిగింది. సుగుణ తన కన్నీటి కథను వివరించి చెప్పింది. పోలాలమ్మదేవి జాలిపడి, ' సుగుణా.., బాధపడకు. నీ పుత్రుల సమాధుల దగ్గరకు వెళ్లి, ఏ పేర్లయితే నీ పిల్లలకు పెట్టాలను కున్నావో ఆ పేర్లతో వారిని పిలు' అని చెప్పి మాయమైపోయింది. సుగుణ వెంటనే ఆ సమాధుత దగ్గరకు వెళ్లి తన పుత్రులను పేరుపేరునా పిలిచింది. వెంటనే ఆ సమాధుల నుంచి ఆమె పిల్లలు సజీవంగా లేచివచ్చి తమ తల్లిని కౌగిలించుకున్నారు. సుగుణ ఆనందంగా వారిని దగ్గరకు తీసుకుని, వారిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చి జరిగినదంతా తన తోటికోడళ్ళకు చెప్పింది. అందరూ సంతోషించారు. ఆనాటి నుండి ప్రతి శ్రావణ అమావాస్య నాడు ఈ వ్రతాన్ని ఆచరిస్తూ, పిల్లా,పాపలతో ఆనందమయ జీవితాన్ని అనుభవించి తరిస్తారు.

# చేవెళ్ల నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**విజయవంతంగా ముగిసిన పనుల జాతర 2025 కార్యక్రమం**

**చిన్న మంగళారం గ్రామంలో మహనీయుల విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు**

**చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి ఆగస్టు 22: చేవెళ్ల నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పనుల జాతర సందర్భంగా గ్రామాల్లో పనుల ప్రారంభోత్సవం కొత్తగా చేపట్టే పనుల భూమి పూజ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బీఎంగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి శుక్రవారం నాడు సుడిగాలి పర్యటన నిర్వహించారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన నిర్వహించారు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో చేవెళ్ల మండలం హస్తేపూర్ గ్రామంలో పనుల జాతరలో భాగంగా గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. షాబాద్ మండలం అన్నరెడ్డి గూడ గ్రామంలో పనుల జాతర భాగంగా నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను ప్రారంభించారు మొయినాబాద్ మండలం చిన్నమంగళారం గ్రామంలో పనుల జాతర భాగంగా అంగన్వాడి భవనానికి శంకుస్థాపన మరియు నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను ప్రారంభించారు.





ఈ కార్యక్రమంలో టి పి.సి.సి సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య,గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్గుగుల అశోక్ యాదవ్, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి రామ్ రెడ్డి, చిన్న మంగళారం మాజీ ఎంపిటిసి బట్టు మల్లేష్,శ్రీరాం నగర్ మాజీ ఎంపిటిసి రాం రెడ్డి, హస్మంత్ యాదవ్,మొయినాబాద్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిలుకు రాజేష్ గౌడ్, చిన్న మంగళారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపాల్ రెడ్డి నాగులపల్లి రాములు ఆంజనేయులు గౌడ్, సదానందం గౌడ్, మాల రాజు,చాకలి వినోద్, బేగరి ప్రవీణ్ కమ్మదనం నరసింహ,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పనులు యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలి

**ఎన్ఆర్ఆజీఎస్ జాయింట్ కమీషనర్ కృష్ణ**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎన్ఆర్ఈజీఎస్ జాయింట్ కమీషనర్ కె. కృష్ణ సూచించారు. మండలం లోని మోటాపురం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఉపాధి నిధులతో' నిర్మించిన పనులను ప్రారంభించారు. కొత్తగా మంజూరైన వారికి అనుమతి పత్రాలను అందించారు. ఈజీఎస్ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల సంఖ్య, వంద రోజులు పని పూర్తి చేసిన కూలీలు ఎంత మంది, వారికి చెల్లింపులు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో ప్రతీ పల్లె రహదారులు ను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. పనుల విషయంలో క్యాలిటీలో ఎలాంటి తేడాలు జరగవద్దని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొత్తగా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల పై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ శ్రీదేవి, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్ధిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తంటి కొండపై సామూహిక వరలక్ష్మి వ్రతాలు



గోకవరం నేటి శుభోదయ:::: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధినిలో శ్రావణశుక్రవారం పురస్కరించుకొని ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం జరిగింది. తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అర్చన దొర సువర్ణ తులసి దంపతులచే ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఉదయం 6:30 నిముషాలకు శ్రీ స్వామివారికి అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం 500 మంది మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేయడం జరిగింది. వరలక్ష్మి వ్రతలలో పాల్గొన్న మహిళలకు పూజ సామాగ్రి దేవస్థానం తరుపున ఉచితంగా అందించడం జరిగింది. భక్తులందరికీ గొప్ప అన్నదానం నిర్వహించడం జరిగింది. చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర ,దేవాదాయ అధికారులు చిన్న, పురోహితులు ఫణి, దేవస్థానం కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి పెంటరాజు, మల్ల అమ్మాజీ, సుంకర వీరమణి, ఏగి దుర్గ, పసుమర్తి మరిడి రాజు ఆధ్వర్యంలో భక్తులకు సదుపాయాలను అందించడం జరిగింది.



# యస్.బిఐటి అటానమస్ కళాశాలలో ఘనంగా ముగిసిన ఓరియంటేషన్ కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బిఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సహస్ర అవధాని పద్మశ్రీ






గరికిపాటి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని " కృత్రిమ మేధా యుగములో ఇంజనీరింగ్ విద్య "అనే అంశంపై మాట్లాడారు. కృత్రిమ మేధను మీట ద్వార నియంత్రిచవచ్చు కాని మనిషి యొక్క మనసును నియంత్రిచడం క్లిష్టమైనదని తనకు తానుగ కూడా అదుపు చేయలేని స్థితిలో ఉంటుందని, మంచి అలవాట్ల అభ్యాసంతోనే అది సాధ్యమని, దుర్వ్యసనాల వల్ల నిజ జీవితంలో సంబంధాలు, ఆప్యాయతలు కోల్పోతామని, భావి






పౌరులుగా వాటిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కృత్రిమ మేధను బానిసగా చేసుకొని జాగ్రత్తగా సమాచారా సాంకేతికతను పెంపొందించుకోవడానికి, విద్యాభివృద్ధికి, సమాజభివృద్ధికి తోడ్పడాలని,కృత్రిమ మేధకు బానిసగా మారకూడదని, కృత్రిమ మేధ యుగంలో సర్వర్ సమస్య తలెత్తితే వ్యవస్థ అంతా స్తంభించి పోతుందని, మానవ మేధస్సు పూర్తిగా దానిపైన ఆధారపడ కూడదని తెలిపారు.తల్లిదండ్రులు కూడా పిల్లల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారిని వివిధ రంగాలలో ప్రోత్సాహించాలని, ఏ మంత్రానికి ఉపయోగపడని అక్షరము ఉండదని అదే విధంగా దేనికి పనికి రాని మనిషి కూడ ఉండదని తెలియజేశారు. సంపాదనే ధ్యేయంగా ఇంజనీరింగ్ విభాగాలను ఎంచుకోకుండా తమ మేధస్సుకు మనసుకు అనుగుణమైన రంగాలను ఎంచుకోవడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని, కష్టపడకుండా సంపాదించాలనే చెడు ధోరణి కి యువత ఆకర్షితులు అవుతున్నారని తద్వారా కృత్రిమ మేధ యుగములో సైబర్ దోపిడీకి బలవుతున్నారని, సోషల్ మీడియా ద్వారా పావు వంతు ఉపకారం ఉంటే ముప్పావు వంతు అపకారం తలపెడుతుందని, ఈ ప్రస్తుత కృత్రిమ మేధ యుగం లో అవసరం మేరకు మాత్రమే మొబైల్ వాడకం ఉండాలని, మధ్యేమార్గం గా ఉంచుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రకృతి కి దగ్గరగా ఉండడం ద్వారా ప్రశాంతత ను పొంది వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గండాల కృష్ణ మాట్లాడుతూ, తమ కళాశాల ను ఎంచుకున్న తల్లితండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజెసారు. తమపై ఉంచిన నమ్మకానిని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని, తదనుగుణంగ ప్రణాళిక లను సిద్ధం చేస్తామని తెలిపారు. విద్యార్థుల వృత్తి నైపున్యాలను పెంచడానికి ఇన్ఫోసిస్, విప్రో, ఐబియం, ఐ సిటి, టాస్క్ అకాడమీ మొదలగు వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగర్హత పొందేవిధంగా తీర్చి దిద్దేల తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రపంచ పోకడలకు




అనుగణంగ విధ్యార్డులకు శిక్షణను అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ తెలిపారు. జ్ఞానం తో పాటు క్రమశిక్షణను



అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, హెచ్.ఒ. డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**



ఏన్కూర్, నేటి శుభోదయం:: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతుందని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ రోడ్లకు ఆధునికరించటం తోపాటు గ్రామీణ రోడ్ల మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రాల వరకు రోడ్లను వేయించడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లను గాలికి వదిలేసి కాలక్షేపం చేశారని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గ్రామీణ రోడ్లు ఆధునికరించడం జరుగుతుందని ఆయన అన్నారు. పేదల అభివృద్ధి దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేయటం ద్వారా పల్లె ల రూపురేఖలు మారనున్నాయని , గుంతలు పడిన రోడ్డు కూడా బాగుపడనున్నాయని అన్నారు. గార్ల ఒడ్డు సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేయడం పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో జీవీఎస్ నారాయణ, విద్యుత్ శాఖ ఏఈ ఉమాకాంత్ , ఎస్ఐ రఫీ, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి రాములు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, బోర్ర రాజశేఖర్ ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, భూక్యా లాలు, వాసిరెడ్డి నాగేశ్వరరావు,మాలోతు నరసింహారావు, పంతగాని నరేష్, శేఖర్, సాయి రోహిత్, సామిల్, పంచాయతీ ఏఈ, ఆర్ అండ్ బి ఏ ఈ,వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.





# ఈఎంఆర్ఐ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఈ.ఎం.ఆర్.ఐ. హైద్రాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసెస్ ఫౌండేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ (108 ఈయంటీ) 102 (అమ్మవడి) కెప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల పురుషుల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈయంటీ కి బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీఎస్సీ, ఎంఎల్టీ, బీఫార్మసీ ఉండాలని అన్నారు. డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి, 5.4 ఎత్తు అంగుళాలు. 22 సంవత్సరాల నుంచి 35 -సంవత్సరాలు ఉండాలన్నారు. లైసెన్స్ 3 సంవత్సరాలు అనుభవం, ఎల్యంఈ బ్యాడ్ కలిగి ఉండాలని అన్నారు. వీరికి ఈ నెల 25న హైద్రాబాద్ లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. 9010251025, 9154918117, 9989458588 30 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.

# మండలంలో పనుల జాతర



ఏన్కూర్, నేటి శుభోదయం:: గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యక్తులను



గౌరవించుకునేందుకు పనుల జాతర వేదికగా నిలిచిందని అధికారులు తెలిపారు . ఏన్కూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని పూర్తి చేసుకున్న వికలాంగులకు, మల్టీ పర్పస్ వర్కర్ల ను అధికారులు సన్మానించారు. వివిధ గ్రామాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

# యూరియా విన్నపాలు.. వింటారా మంత్రి సాబ్..

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కేటాయించిన యూరియా వెంటనే అందజేయాలని విజ్ఞప్తి..**

**జిల్లేడు చౌదరిగుడా మండలానికి ఏఎంసీ మంజూరు చేయాలని వినతి**



షాద్ నగర్,ఆగస్టు22(నేటి శుభోదయ):షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రైతుల కోసం కేటాయించిన యూరియా వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.శుక్రవారం మంత్రిని కలుసుకున్న ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గానికి 1,271 బస్తాల యూరియా కేటాయింపు జరిగిందని,అయితే ఇప్పటిదాకా 6,750 బస్తాలు మాత్రమే వచ్చిందని పేర్కొన్నారు.మిగతా యూరియాని కూడా వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లేడు చౌదరిగుడా మండలానికి అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు.నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గ్రామాబివృద్ధే లక్ష్యంగా పనులు జాతర -రాష్టమంత్రి సీతక్క




మహబూబాబాద్ నేటి శుభోదయ ఆగష్టు22: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పనులజాతర2025 గ్రామాబివృద్దేలక్ష్యంగా, సాగుతూ ఎన్నో అభివృద్ధిపనులకు పునాదులు పడుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అన్నారు.శుక్రవారం జిల్లాలోని,కొత్తగూడ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ,రేషన్ కార్డుల పంపిణీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.కొత్తగూడ మండలకేంద్రంలో 12లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్రానికి బూమిపూజచేశారు.కోటిఅరవైలక్షలతో రోడ్డుపనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ,రాష్ట్రంలో సన్నబియ్యం రైతు భరోసా రుణమాఫీ ఉచితవిద్యుత్ సబ్సిడిగ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఏకకాలంలో అమలుచేసి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.యూరియాకొరత నివారణకు చర్యలు తీసుకుంటున్నామని,రైతులు ఆందోలన చెందవద్దని చేశారు.ఈకార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆర్డిఓ క్రిష్ణ వేణి డిఆర్ డిఎ పిడి మధుసూధన్ రాజు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా పనుల జాతర

## కప్పాటి పాండురంగా రెడ్డి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరుమండలం బాచుపల్లి లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలొ ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80,000(ఎనబై వెలతో) నిర్మాణం చేసిన పశువుల సెడ్ ను మరియు 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గను పోసి ప్రారంభిచిన అనంతరం. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రూ. 2,199 కోట్ల తో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్యంగా. మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం



కార్యచరణ రూపొందించిందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది.

ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ

ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు మరియు కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమము అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమములో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు, మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి,అనెగోని నవీన్ గౌడ్,మలగల విజయ్ కుమార్,కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## మాజీ కార్పొరేటర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని



బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదారి రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి బి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జన్మదినోత్సవం సందర్భంగా రమేష్ తన అభిమాన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కొత్త కారును ప్రారంభింపజేసి, ఆమె చేతుల మీదుగా టెస్ట్ డ్రైవ్ చేయించడం విశేషం. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సీను నాయక్, సామ మహేందర్ రెడ్డి, పల్లె జంగయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా బృందం సభ్యులు సిలివెరీ సాంబశివ, వాసు బాబు, ప్రభాకర్, ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సబితమ్మ చైతన్యము- భరోసానిచ్చే.. వీడియో ఆడియోను ప్రారంభించిన మాజీ మంత్రి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము ప్రజలకు కనులవిందు చేసే ఉత్తేజపరిచే స్వరాలు బిఆర్ఎస్ క్యాడర్ ను చైతన్యము మరియు భరోసానిచ్చే వీడియో, ఆడియోను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గము పరిధి జిల్లెలగూడ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయులు ఎన్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు వెంకటరాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ సౌజన్యంతో మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలకు భరోసా నిచ్చే విధంగా, సబితమ్మ ఒక దేవత లాగా మహేశ్వరం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడుతూ ప్రముఖ గాయకురాలు. ప్రభ పాడిన మహేశ్వరం గడ్డమీద సబితమ్మ అంటూ మొదలైన మధురమైన గానము యొక్క ఆడియో వీడియోను నియోజవర్గం కార్యకర్తలు నాయకులు నడుమ కరతాళ ధ్వనుల మధ్య సాదరంగా లాంచ్ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి ఈ యొక్క ఆడియో వీడియో యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా మ్యూజిక్ డైరెక్టర్ వేణుని సింగర్ ప్రభ ని శాలువా, మెమొంటతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు రాష్ట్ర నాయకులు డివిజన్ నాయకులు కార్పొరేషన్ నాయకులు మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళా నాయకులు సోషల్ మీడియా వింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో బీసీల సమావేశం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 22: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ( మాస్) బీసీల సమావేశం శనివారం ఉదయం 10:30 గంటలకు వైష్ణవి గార్డెన్ లో బీసీల సమావేశం నిర్వహిస్తున్నామని, మన ఆలోచన సాధన సమితి (మాస్) కార్యనిర్వహకులు పోలోజి చారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరై, సామాజికపరంగా, రాజకీయపరంగా, చైతన్యం కావలసిన ఆవశ్యకతను బీసీ నాయకులు వారి అమూల్యమైన సందేశాలను వివరిస్తారని ఆయన అన్నారు.ఈ సమావేశానికి బీసీ కుల సంఘాలు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు పాల్గొని ఐక్యతను చాటి జయప్రదం చేయాలని తెలిపారు.

## ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు

### రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు ఆధ్వర్యంలో భోజనం,పండ్లు,స్వీట్స్ పంపిణీ. వృద్ధులకు అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు.



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఆగస్టు 22, 2025.: కూకట్పల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ పరిధిలోని రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు అక్షయ ఫౌండేషన్వ్యవస్థాపకులు రామారావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.అనంతరం వృద్ధులకు అన్న సమారాధన భోజన కార్యక్రమం,పండ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ సినిమా, సమాజం, ప్రజా జీవన రంగాలలో విశిష్టమైన సేవలు గర్వకారణమే కాకుండా స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. ఆయన తెలుగు సినిమాకు చేసిన సేవలు, అందించిన వినోదం ఎప్పటికీ మరిచిపోలేనిదని కొనియాడారు.అలాగే రాజకీయ రంగం నుంచి పలువురు నేతలు కూడా చిరంజీవి సేవాభావం, ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చిరంజీవి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,మురళి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కు ఫిక్సడ్ డిపాజిట్ అందజేత



గోకవరం నేటి శుభోదయ: తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం లోని రంపయర్రంపాలెం ఉన్నత పాఠశాలలోచదువుకొని ,పాఠశాల మీద మక్కువతో 5116 రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలుం అబ్బులుకు పాటి రాజా అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానలులో స్థిరపడాలని పాటి రాజా అన్నారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పెదిరెడ్ల రాజు,సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, సుబ్బారావు, బాల సుబ్రహ్మణ్యం, భాస్కర్ ,ఆదిరెడ్డి,బాలుదొర, రాంబాబు,కుమారి,లక్ష్మీకాంతం,రామకృష్ణ దొర రాజాను అభినదించారు.

## ఎరువుల దుకాణాలు, గోడౌన్లు అకస్మిక తనిఖీ



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండలంలోని వివిధ ఎరువుల దుకాణాల్లో , గోడౌన్ ల ను జిల్లా వ్యవసాయ అధికారి



పుల్లయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యూరియాను ఎమ్మార్పీ ధరకు అమ్మాలని యూరియా తో పాటు వేరే ఎరువులను కానీ గుళికల ను కొనాలని రైతులపై ఒత్తిడి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా ఎరువులు నిలువ చేయవద్దని తెలిపారు రైతులు విడతల వారీగా యూరియాను తీసుకున్నట్లయితే అందరికీ యూరియా అందుతుందని , ఏన్కూర్ మండలంలో పత్తి పంటను అధిక విస్తరణలో సాగు చేస్తున్నందువల్ల రైతులు నానో యూరియాను స్ప్రే చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఏ డిఏ కరుణ శ్రీ, ఏన్కూరు మండలం వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏ ఈ ఓ లు బాలకృష్ణ, లహరి, నవ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన కమిటీ సభ్యులు

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలు, కాలనీలో అభివృద్ధి అవసరాలు గురించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి: కేఎల్ఆర్

### ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ్టి నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర – 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం. పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.

## నిత్యవసర సరుకులు లేక విలవిలలాడుతున్న గోదావరి వరద బాధితులు!!!...

### కొనడానికి దుకాణాల్లో సరుకులు లేవు బయట ప్రాంతానికి వెళ్లడానికి రహదారి మార్గంలేదు!!!. ఎన్నాళ్ళిలా మా జీవితాలు!!! -సి.పి.ఎం, పార్టీ!!!



వి.ఆర్ పురం ఆగస్టు 22(నేటి శుభోదయ ప్రతినిధి)గత మూడు రోజులుగా వరదలు రావడం మండలంలోని చాలా గ్రామాలు చుట్టూ నీరుచేరడం రహదారి మార్గాలు లేక కొనడానికి నిత్యవసర సరుకులు దొరకక బయట ప్రాంతాలకు వెళ్ళేరహదారి మార్గంవరదనీటిలో మునిగి పోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని సి.పి.ఏం, పార్టీ తెలిపింది. శుక్రవారం ఈసందర్భంగా, సి.పి.ఎం మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ వరద వలన తీవ్ర సమస్యలను ఎదుర్కొనే బాధితులకు తక్షణమే నిత్యావసరాలు పంపిణీ చేయాలని ఆయన కోరారు. సి.పి.ఎం, పార్టీ బృందంజీడిగుప్ప, కొటారుగోమ్ము, ములకపల్లి, గ్రామాలను పర్యటించడం జరిగిందని వివరించారు. వరద బాధితులు గృహాలు మునిగి గుట్టలపై ఉన్నటువంటి పునరావాస పాకలలో నివాసం ఉంటున్నామని మూడురోజుల నుండి విద్యుత్ సౌకర్యం లేదని నిత్యవసరాలు దొరకక నానా ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం వారు స్పందించి తక్షణమే నిత్యవసరాలు అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు.ఈ పర్యటనలో సి.పి.ఏం, పార్టీ నాయకులు సోయం చినబాబు,పంకు సత్తిబాబు, పూనెం.ప్రదీప్ కుమార్(ఎం.పి.టి.సి), పోడియం శ్రీరామ్మూర్తి,కదల కొండారెడ్డి,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## బందరు రోడ్డు దారి మళ్లింపు

గుడివాడ, ఆగస్టు 22 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): గుడివాడ పెద్ద కాలువ సెంటర్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నిమిత్తం పెద్ద కాలువ సెంటర్ నుండి బందరు వైపు వెళ్ళు రోడ్డు దారిమళ్ళించడమైందని ట్రాఫిక్ పోలీసు లు తెలిపారు.గుడివాడ నుండి మచిలీపట్నం వెల్లే వారు పెద్ద కాలువ సెంటర్ మీదుగా పామర్రు రోడ్డు, బిళ్ళపాడు రైల్వేగేట్, చిన్నఎరుకపాడు కొత్త బైపాస్ రోడ్, బొమ్ములూరు నుండి గుడ్లవల్లేరు మీదగా వెళ్లవలెను. మచిలీపట్నం నుండి గుడివాడ వచ్చు వారు బొమ్ములూరు కొత్త బైపాస్ మీదుగా ఎడమవైపుకు తిరిగి (పామర్రు వైపుకు) చిన్న ఎరుకపాడు నుండి కుడి వైపుకు తిరిగి బిళ్ళపాడు రైల్వే గేట్, పెద్దకాలువ సెంటర్, కె. టి. ఆర్ కాలేజీ మీదగా గుడివాడ రావలన్నారు.వాహన దారులు అందరూ గుడివాడ ట్రాఫిక్ పోలీసులు సూచనల మేరకు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ మీ మీ గమ్యస్థానాలకు చేరాలని తెలియచేస్తున్నారు.

## యూరియా సరఫరాలో విఫలమైన కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు

### ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మండలవెంకన్న



మహబూబాబాద్, నేటి శుభోదయఆగష్టు22: యూరియాసరఫరాలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మండలవెంకన్న విమర్శించారు.శుక్రవారం జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు సంఘం అద్వర్యంలొ ధర్నా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,రైతాంగానికి సరిపడా యూరియా అందచేయాలని,బ్లాక్ మార్కెట్ అరికట్టాలన్నారు.రాష్ట్రానికి తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా మూడు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందన్నారు.నానో యూరియా పేరుతో, అధికదరభారం మోపడం అన్యాయమన్నారు.వరి,మొక్కజొన్న రైతులు నష్టపోతున్నారని,వెంటనే సొసైటి,వ్యాపారులు ద్వారా అందించాలని లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో,జిల్లా కార్యదర్శి గౌనిఅయిలయ్య నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు బండారిఐలయ్య సత్యనారాయణ మురళీ క్రిష్ణ లింగన్న శ్రీధర్ సక్రు చైతన్య మధు బాబు పాపయ్య తాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును బాలాపూర్ ఉత్సవాలకు ఆహ్వానించిన

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే.. గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ....బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి మరియు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ మిత్రుడు కే మురళి కృష్ణా కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ పదోన్నతి పొందినందుకు సన్మానం:వనం నరసింహ మాదిగ.





రాజేంద్ర నగర్,ఆగస్టు 22(నేటి శుభోదయ): మా చిన్ననాటి స్నేహితుడు కే మురళి కృష్ణా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని కానిస్టేబుల్ ఉద్యోగం నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతి పొందడం ఎంతో గర్వంగా ఉందని చిన్ననాటి స్నేహితుడు వనం నరసింహ మాదిగ తెలిపారు.శుక్రవారం రాజేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం1985,86లో పూర్తి చేసిన కె మురళి ఉద్యోగంలో చేరి కానిస్టేబుల్ నుంచీ ఏ ఎస్ఐ వరకు పదోన్నతి పొందినకు సన్మానించిన అప్పటి తోటి విద్యార్థులు వనం నరసింహ మాదిగ సూచించారు.ఈ కార్యక్రమంలో కే మురళి మిత్రబృందం పి.శ్రీనివాస్,రామకృష్ణ రాజు,పి.రమేష్,సోమవారం రాజ్ కుమార్,అంతిరెడ్డి,జి శ్రీనివాస్, చెంద్రశేఖర్,పి.రాజు,సంపత్ కుమార్,మధు సుధన్ రావు,రామ చేంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిది

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలానికి 15 చెక్కులు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 22: శుక్రవారం మంచాల మండలం పరిధిలో సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం వంటిదని,దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు, తాజాగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, మంచాల మండలంలోని ఆరుట్ల లోయపల్లి,జాపాల,తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు, రూ 5,91,000 ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంగల్ల యాదయ్య,జిలమోని సత్తయ్య,ఎండి సలాం,కావలి శ్రీనివాస్ ,రావుల గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,మాధగోని జంగయ్య గౌడ్, ఓరుగంటి లింగమయ్య గౌడ్, దండేటికార్ మహేందర్ ,మాధగోని శివశంకర్ వింజమూరు యాదగిరి రెడ్డి రావుల భాషయ్యసోప్పరి దశరథ,దాసరమోని రమేష్, జిలమోని పాండు,యశమోని శేఖర్, కాస గణేష్,పంబాల బుగ్గరాములు, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికందర్ రెడ్డి, మనీపాటి వెంకటేష్, బుట్టి జంగయ్య, బీర్ల మల్లేష్, ఆడెపు మధు, రావుల నాగరాజు, సింగారం సుమన్, మంథని పరమేష్, మేఘావత లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### జనసేన నేత సందు పవన్.



గుడివాడ, ఆగష్టు 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): స్వయకృషితో ఎదిగిన వ్యక్తి, ఆయన సినీ ప్రస్థానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని జనసేన నాయకుడు సందు పవన్ అన్నారు. శుక్రవారం గుడివాడ స్థానిక బొగ్గు బజార్ లోని సందు పవన్ కార్యాలయం వద్ద అభిమానులతో కలిసి కేకులు కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ మాట్లాడుతు రక్తదానం, సేవా కార్యక్రమాలతో సమాజంలో నిశ్శబ్ద విప్లవం తెచ్చిన చిరంజీవి ఎంతోమందికి ఆదర్శనీయం. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరెన్నో విజయాలు అందుకోవాలని మరెన్నో సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, వెలుతురుమిల్లి గ్రామ సర్పంచ్ కొప్పినేని శేషు వేణి, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వడ్డే గిరి, స్థానిక నాయకులు.. కోన కేశవ,గాడి కిరణ్, వంగలపూడి రాము, మగసాల ఆదినారాయణ, బండారు నోబుల్ నాయుడు, గడ్డం శ్రీనివాసరావు, గరికపాటి బాలాజీ, పెన్నేరు చంటి, శీతాల రామకృష్ణ, కందికొండ దుర్గ, బురిడీ శాంతి నాయుడు, వీర మహిళా నాయకురాలు. సీతాల సుభాషిని, కోటేశ్వరమ్మ, మరియు పెద్ద ఎత్తున చిరంజీవి అభిమానులు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఆహ్వానించిన పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రావాలని ఆహ్వానించడం జరిగింది పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ... బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శాంతియుతంగా జరగాలి

### ఎస్సై రఫీ పిలుపు




ఏన్కూర్, నేటి శుభోదయం:: స్థానిక ఎస్సై రఫీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం జరిగింది. హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల పెద్దలతో మాట్లాడిన ఆయన వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా అందరూ సహకరించాలని కోరారు. మతాల మధ్య సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం కాపాడితేనే పండుగలు ఆనందంగా జరుగుతాయని ఎస్సై రఫీ అన్నారు. వివాదాలు, గందరగోళాలు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీసు విభాగం ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుందని హామీ ఇచ్చారు.

## గుడివాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



గుడివాడ, ఆగష్టు 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. జిందాబాద్ మెగాస్టార్ నినాదాలతో నెహ్రూ చౌక్ ప్రాంగణమంతా మారుమోగిపోయింది. అభిమానుల నినాదాలు మధ్య జనసేన నేతలతో కలిసి ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ చిరంజీవి పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడ చలనచిత్ర రంగానికి మకుటం లేని మహారాజైన చిరంజీవి భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు. చిరంజీవి చూపిన మార్గంలో పయనిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి , పనిచేస్తూ ప్రజల శ్రేయస్సుకు సేవా కార్యక్రమాలను తామంతా నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయనా రాజేష్, ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, భోయిన చంటి, బిజెపి జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్ , పలువురు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో చిరంజీవి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామాలు

### డబ్ల్యూజేఐ లో భారీ చేరికలు



మంథని, ఆగష్టు-22 (నేటిశుభోదయ): టీయుడబ్ల్యూజే (ఐ జేయు),ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలకు వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం డివిజన్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. టీయూడబ్ల్యూజే సంఘం. సంఘ ప్రతినిధుల ఏకపక్ష నిర్ణయాలకు విసిగి వేసారి ఆ సంఘానికి దూరంగా ఉండాలని డివిజన్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంథని సాక్షి ఆర్సీ ఇంచార్జ్ మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్,డివిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, దిశ ఆర్సి ఇంచార్జ్ , క్లబ్ సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్, జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్ డివిజన్ క్లబ్ సహాయ కార్యదర్శి మాటె టి కుమార్, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలువాక కుమార్, అనుము వీరస్వామితో పాటు ముత్తారం మండల ప్రెస్ క్లబ్ కు చెందిన పదిమంది సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు మహావాది సతీష్, చిలువేరు మహేందర్ తాటి వాసు గౌడ్, తూర్పాటి రాము, చిలువేరు సందీప్ తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యులు టియుడబ్ల్యూ సంఘం సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

### డబ్ల్యూజేఐ సంఘంలో భారీ చేరికలు

మంథని డివిజన్ ప్రెస్ క్లబ్, ముత్తారం ప్రెస్ క్లబ్ కు చెందిన టీయూడబ్ల్యూజే, డీజేఎఫ్ సంఘానికి రాజీనామా చేసి పలువురు పాత్రికేయులు డబ్ల్యూజే ఐ సంఘంలో పెద్ద ఎత్తున చేరి సభ్యత్వాలు స్వీకరించారు.డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాది ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.

## సేవ్ హైదరాబాద్ అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఆకుల శ్రీవాణి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలపడం తమ హక్కు అని,అక్రమ అరెస్టులతో బిజెపి కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరని శ్రీవాణి స్పష్టం చేశారు.కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారం రాదని,రాబోయే రోజుల్లో బిజెపి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని శ్రీవాణి హెచ్చరించారు.

# మీ బాధలు చూశాను

### పోలవరం పునరావాస కేంద్రాలకు వెళ్ళే ఏర్పాట్లు చేస్తా!...

### మీ పెన్షన్లు!బియ్యం పంపిణీ అన్నీ పునరావాస కేంద్రాల్లో ఏర్పాటు చేస్తాం!...

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్!...



వి.ఆర్.పురం, ఆగస్టు 22(నేటి శుభోదయ ప్రతినిధి ): మీ బాధలు చూశాను, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరినీ మీ మీ కాలనీలకు తరలిస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా, కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్,స్పష్టం చేశారు. శుక్రవారం ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ తో, కలిసి వరరామచంద్రాపురం, మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లోపర్యటించారు. వరద పరిస్థితిని సమీక్షించారు.వి. ఆర్. పురం, మండలంలో ముంపు గ్రామాలలో సందర్శనలో భాగంగా శ్రీరామగిరి,తోటపల్లి(మొద్దులగూడెం) గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పునరావాస కేంద్రాలలో





భాధితులతో మాట్లాడి వారికి అవసరం అయినా నిత్యావసర సరుకులు,రగ్గులు పంపిణి చేయడం జరిగిందన్నారు.అనంతరం నాటు పడవలపై ముంపు ప్రాంతాలను సందర్శించడం జరిగింది. వీరితో పాటుగా ఎస్.డి.సి, వి ఆర్ పురం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానుయేల్, జడ్పీ.టి.సి,రంగారెడ్డి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనటం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీరామగిరి గ్రామస్తులను, తాడ్వాయి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లేందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.బియ్యం, పెన్షన్లు పంపిణీ అక్కడే అంటే పునరావాస కేంద్రాల్లోనే ఏర్పాటు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.అక్కడే పునరావాస కాలనీకి ఏం ఏం అవసరమో అన్నీ ఏర్పాటు చేస్తాంమని మీ బాధలు నేను అర్థం చేసుకున్నానని వివరించారు ఈపర్యటనలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ మురళి రాజు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు/అన్నవరం, ఆగస్టు 22 (నేటి శుభోదయ): ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న పేద ప్రజలు కు సహాయం చేయడమే కోసమే ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని అధినేత ముదునూరి మురళీ రాజు అన్నారు. కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గుల్లా ఆనంద్ భార్య కరుణకి, చల్లా సూర్యకాంతంలకు ఇటీవల పెరాలసిస్ రావడంతో వారిని పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5 వేల రూపాయలు చొప్పున 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ రాజు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, తాటిపాక కృష్ణ, బలువు బాబి, ఎంపీటీసీ కొండి సతీష్ , పెద్దింటి లక్ష్మణ్ , బలువు హరిబాబు, పలివెల కొండలరావు, గంపల జయరాజు, పలివెల ఈశ్వరరావు, కోణాల శ్యామ్, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## సేవ్ హైదరాబాద్ పిలుపుని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### - నిమ్మ అంజిరెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ....జిహెచ్ఎంసిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాళాలు పొంగడం,రోడ్లు కుంగడం,గల్లీలలో విద్యుత్తు తీగల సమస్యలతో పలువురు చనిపోవడం,కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు,చినుకు పడితే చాలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు,అంతర్గత మురుగు కాలువలు, త్రాగునీరు సమస్యలు,రోడ్ల డ్యామేజీతో సతమతం అవుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ శాంతియుతంగా నిరసన తెలపడానికి పిలుపునివ్వగా,దానిని అడ్డుకోవడం కోసం పోలీసులను ఉసిగొలిపి మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని,రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని,తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని,భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో అనేక మార్గాల్లో పోరాటాలను ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న పోరాటాలకు ప్రజలంతా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రారంభమైన మహిళల బాల్ బ్యాట్మెంటన్ శిక్షణ శిబిరం..



నేటి శుభోదయ 22 ఆగస్టు 12 జిల్లా వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని నిర్మల ఐసీఎస్ఈ స్కూల్ క్యాంపస్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ మహిళా జట్టు, సబ్ జూనియర్ బాలికల జట్లకు శిక్షణ శిబిరాన్ని నిర్మల విద్యాసంస్థల సుపీరియర్ సిస్టర్ సిసిలీ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మాట్లాడుతూ కోచింగ్ క్యాంపులో బాగా మెలుకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయి పోటీలలో రాణించాలని అన్నారు. ఈ కోచింగ్ క్యాంపు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 24 మంది పాల్గొంటున్నారని కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు జిల్లా జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్ తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపుకు ఎంఎస్ ఎలక్ట్రానిక్స్ అధినేత మస్తాన్ వలి క్రీడా కారిణి లకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కోచింగ్ క్యాంప్ ఈనెల 28 వరకు జరుగుతుందని అనంతరం ఇదే నెలలో



29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవెళ్లలో జరిగే 11 వ రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడా కారిణి లు పాల్గొంటారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ ఇన్నారెడ్డి, డాక్టర్ తేజ చంద్ర, ఎన్ఎస్పి పాఠశాల హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య లు క్రీడా కారిణి లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ హై స్కూల్ పిడి ఆర్ రాధాకృష్ణమూర్తి, పీఈటీలు శ్రీను, గోపి, సంధ్య మరియు గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, ఈ. శివశంకర్, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, ఏడి ఆర్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

## ఆటిజం చిన్నారులకు 2 నెలల్లో కొత్త ఉపకరణాలు

### జీవాలయంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధరణ శిబిరం

### ఉచిత ఉపకరణాల నిర్ధరణ శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ




నేటి శుభోదయ 22 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలోని ఆటిజం చిన్నారులకు రెండు నెలల్లో కొత్త పరికరాలు, ఉపకరణాలు అందిస్తా మని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రత్యేక అవసరాల పిల్లల విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోందని,వారికి కావాల్సిన అన్ని వసతులు, ఆర్థిక సహాయాలు కూడా లభించేలా చేస్తున్నామన్నారు. వినుకొండ లయోల ఇంగ్లీష్ మీడియం పాఠశాల(జీవాలయం)లో శుక్రవారం పాఠశాల విద్యా శాఖ- సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం ఉచిత ఉపకరణాల నిర్ధరణ శిబిరం నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా మాట్లాడిన ఆయన ఆటిజం చిన్నారుల కోసం తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే ప్రత్యేక ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని ప్రారం భించిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యలో అయిదేళ్ల వైకాపా పాలనలో అది కూడా నిలిపివే యడం దుర్మార్గం అన్న జీవీ ఇప్పుడు రూ. 3వేల సాయాన్ని



రెట్టింపు చేసి రూ. 6 వేలు అందిస్తు న్నామన్నారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులైన చిన్నారుల విషయంలో మంత్రి నారా ఎం తో మానవత్వంతో ఆలోచించి భవిత కేంద్రాల ద్వారా విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది ఉన్న ఆటిజం విద్యార్థుల కోసం 2,282మంది స్పెషల్ టీచర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫిజియోథెరపిస్ట్‌లను కూడా నియమిస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తం మీద 125 ఆటిజం కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటిజం పిల్లలకు మంచి విద్యను అందించాలని 33 రకాల యాప్‌లు లోడ్ చేసిన ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తున్నారని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఒక్క టీచర్ నియామకం కూడా చేయలేదన్న జీవీ స్పెషల్ టీచర్ల ఊసే తీయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహణ, నియామక ప్రక్రియ పూర్తి చేసే వరకు అన్నీ చేతల్లో చేసి చూపించామన్నారు. జిల్లా సమ్మిళిత విద్య కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి నాణ్యమైన చదువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ రోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎవరికి ఏ అవసరమో గుర్తించామని 2నెలల్లో వారికి ఆ మేరకు కొత్త పరికరాలు, ఉపకరణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకంతో రోడ్డున పడ్డాం

### ఆటో డ్రైవర్ల ఆవేదన



గుడ్లవల్లేరు, ఆగష్టు 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా లక్షలాదిమంది ఆటో డ్రైవర్ల రోడ్డున పడ్డామని గుడ్లవల్లేరు మండలం ఓం జీసస్ అల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుల పడ్డ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సెంటర్లో ఆటో డ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు కళాశాల వద్ద నుండి సెంటర్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించి సెంటర్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో తమ సమస్యల వినతి పత్రాన్ని ఎమ్మార్వోకి అందజేశారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడారు... ఒక్క గుడ్లవల్లేరు మండలంలోని 500 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉచిత బస్సు పథకంతో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, వారికి న్యాయం చేసినట్లే అన్ని విధాలుగా నష్టపోయి రోడ్డును పడ్డ ఆటో డ్రైవర్ల కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తమకు కూడా నెలవారి జీవన భృతి ఇవ్వాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల యూనియన్లు అన్ని ఏకమై ఉద్యమిస్తామన్నారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాళ్ళమని, ఇప్పుడు కనీసం నెలవారి కిస్తీలు కట్టడానికి కూడా తమకు డబ్బులు రావడం లేదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గొర్రు కోటేశ్వరరావు, యూనియన్ నాయకులు జోజి బాబు ,బోడపాటి రాజకుమార్ ,సీరం నాగ రమేష్ , సాయన ఆంజనేయులు ,బెజవాడ కుమార్ ,అల్లూరి మధు ,దేవరపల్లి సుబ్బారావు , దాసరి అశోక్ , మహమ్మద్ , ఒక్క కొండలరావు , కోట శ్రీనివాసరావు , తిరుమల్ రావు ,కొడాలి నాగేశ్వరరావు , వంగ రాజేష్ మరియు పెద్ద సంఖ్యలో మండల పరిధిలోని ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గిరిజనేతల నిర్వాసిత భూములకు రక్షణ కల్పించండి!!!

### జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన!అఖిలపక్ష ప్రతినిధులు!!!



వి.ఆర్.పురం, ఆగస్టు 22(నేటి శుభోదయ ప్రతినిధి) పోలవరం గిరిజనేతర నిర్వాసితుల భూములకు కలెక్టర్ దినేష్ కుమార్, రక్షణ కల్పించాలని, అఖిలపక్షం నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ వినతిపత్రంలో గిరిజన సంఘం ముసుగులో పార్టీ జండాలు పాతి ఆక్రమిస్తూ గిరిజనేతర రైతులను బెదిరిస్తున్నారని, ఆరోపించారు. పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేవరకు రక్షణ కల్పించాలని కోరారు. పూర్తి ప్యాకేజీ ఆర్%ఽ%ఆర్ ప్యాకేజీ రాకుండా, ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వని గిరిజనేతర రైతులపై స్థానిక ప్రజాప్రతినిధి అండతో అధికారులను బెదిరిస్తున్నారని కలెక్టర్ కి తెలియజేశారు.ఈ విషయమై ప్రభుత్వం పోలవరం ప్యాకేజీ తీసుకున్న భూములకు రక్షణ కల్పిస్తానని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. గిరిజనేతర రైతుల భూములకు న్యాయం చేస్తామని చెప్పిన కలెక్టర్ కి అఖిలపక్షం నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే విధానంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఒక పద్ధతి, ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి స్పష్టత లేకుండా, ఏ నిష్పత్తి ప్రకారం చెక్కులు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ప్రజలకు తగిన సమాచారం ఇవ్వలేదు. కనీసం ఇకనైనా ప్రభుత్వం ఒక పద్ధతి, ఒక నిష్పత్తి ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు22(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ నిజామాబాద్ నగరం లోని చంద్రశేఖర్ నగర్ కాలనీ,గౌతమ్ నగర్,దుబ్బ లో ఉన్న పట్టణా ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఐఎల్ఆర్,డీప్ ఫ్రీజర్ లో ఉంచిన వ్యాక్సిన్ లను,ఐపి ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు.ఆరోగ్య కేంద్రపరిధిలో డెంగ్యూ కేసుల నమోదు నివారణకు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు.ఆశాలు ఏఎన్ఎంలు పర్యవేక్షక సిబ్బంది డ్రై డే ను వారానికి రెండుసార్లు నిర్వహించాలని గృహ సందర్శనను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని చైతన్యపరచాలని,నీటి నిల్వలను తొలగించాలని,యాంటీ లార్వల్ మెజర్స్ నిర్వహించాలని,సిబ్బంది క్రమశిక్షణతో ఒకరిపట్ల ఒకరు గౌరవంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని అదే విధంగా సమయపాలన పాటించాలని లేనిచో శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా వైద్యాధికారులు డాక్టర్ శిఖర,డాక్టర్ సూసేన,డాక్టర్ మైత్రి,డాక్టర్ చంద్రకళ వైద్య పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# కారంపూడి లో ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

## మెగాస్టార్.డా.చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



కారంపూడి బస్టాండ్ సెంటర్లో గల బిశ్రీ వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద,మెగా అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించడం జరిగినది. మొదటగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి భారీ పూల దండను వేసి, తదుపరి చిరంజీవిబర్త్ డే కేకును కట్ చేసి అభిమానులకు పంచి, అటుపిమ్మట చిరంజీవి గారి జీవన ప్రస్థానం గూర్చి స్థానిక అభిమాన సంఘ నాయకులు ప్రసంగించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నా అమర సైదారావు, టౌన్ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి బూస రామాంజనేయులు, తెలగనేని లక్ష్మయ్య,గణితి అమరయ్య, కారంపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేసానిపల్లి కృష్ణ బాబు, పెంద్రత్రి నాగేంద్రబాబు, యువ వ్యాపారవేత్తలు మొహమాటం శివ బాబు, బండారు వీరేశ్వర రావు, ఎస్ఎంకె నాయుడు, మిరియాల వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు,కోరే సత్యం,తోట రంగారావు,చలవాది సాయి, తోట అల్లయ్య,నున్న జనార్దన్, చింతపల్లి రామ్మూర్తి, రావు దోర్నాల నాగిరెడ్డి,లింగాల శ్రీను, వడ్లమూడి హనుమంతరావు, బడిగాడుగల పేరయ్య, బాను ,మణి,నరేంద్ర,వీరస్వామి, తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మెగా అభిమానులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడమైనది



# పద్మవిభూషణ్ మెగాస్టార్ డా.కొణిదెల చిరంజీవి గారి 70వ జన్మదిన వేడుకలు

నేటి శుభోదయ 22 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ: ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొంజేటి నాగశ్రీను రాయల్ వినుకొండ నియోజకవర్గం వినుకొండ పట్టణంలో మెగాస్టార్ డా.కొణిదెల చిరంజీవి గారి 70వ జన్మదిన వేడుకలలో భాగంగా జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆఫీస్ నందు వీరమహిళలు మరియు జనసైనికులతో కలిసి కేక్ కటింగ్




చేసిఅన్నయ్య చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిదంగా పిఠాపురంలో ఈ రోజు పవన్ కళ్యాణ్ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆడపడుచులకు చీర, పసుపు, కుంకుమ అందచేస్తున్నారు, ఆయన స్ఫూర్తితో నాగశ్రీను రాయల్ గారి దంపతులు కేక్ కటింగ్ అనంతరం వినుకొండ నియోజకవర్గంలో గల ఆడపడుచులకు, వీరమహిళల కు చీర, పసుపు, కుంకుమ పంపిణీ చేశార నాగశ్రీను మాట్లాడుతూ తను 15వ సంవత్సరం నుండి చిరంజీవి అభిమానిగా ఆయన సినిమా వచ్చిన పుట్టిన రోజు వచ్చిన



ఒక పండగల జరుపుకుంటాం అని చిరంజీవి గారిని చూసి ఆయన ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వాన్ని, ఓర్పును సహనాన్ని సమాజానికి సేవ చేసే గుణాన్ని ఆయన ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశాము నేను చిరంజీవి అభిమానిని కాబట్టే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను, నాకు కుటుంబం బంధువులు అంటే అది ఒక మెగా ఫ్యామిలీ ఫాన్స్ మరియు జనసైనికులు మాత్రమే నన్ను వారి సొంత మనిషిలా ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఆడపడుచుల ఆశీస్సులు జనసేనపార్టీ కి మరియు మెగా కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలి అని మన వినుకొండ నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికలలో ఆడపడుచులు ముఖ్య పాత్ర వహించి మన చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు శ్రీ జి వి ఆంజనేయులు గారిని 30వేలకు



పైగా మెజారిటీ వచ్చేలా చేసిన మహిళలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పల్నాడు జిల్లా లో మన వినుకొండ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండడంలో మహిళలు ముఖ్య పాత్ర వహించారు అని తెలిపారు. ఆగస్టు15 వ తేదీన మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించిన మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి మరియు ఎన్డియే కూటమి ప్రభుత్వానికి ఆడపడుచుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయో స్టాడ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో

# విద్యార్థులకు నగదు పంపిణీ



నేటి శుభోదయ 22 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: పదవ తరగతి చదువుతున్న ప్రతిభ గల 20 మంది విద్యార్థులకు 50,000 వేలు నగదు బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఎండిఓ వై. సురేష్ పంపిణీ చేశారు. కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బయో స్టాడ్ కంపెనీ వై. సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో తమ కంపెనీ విద్యార్థులకు ఉపకార వేతనాలుగా కొంత నగదు






రూపంలో అందజేస్తున్నామని వివరించారు. ప్రతి ఏడాది జిల్లాలో నాలుగు పాఠశాలలను ఎంపిక చేసుకొని విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఈ ఏడాది 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నగదు పంపిణీ చేసినందుకు పాఠశాల విద్యార్థుల, తల్లిదండ్రుల తరఫున అభినందనలు తెలిపారు. వీరి ప్రోత్సాహంతో బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడిఏరియా డిస్ట్రిబ్యూటర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ బాజీ, ఉపాధ్యాయులు రఘు, గోవిందరాజు, స్వర్ణ రాజు, పిన్నెల్లి వెంకటేశ్వర్లు, తదితరు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ బలోపేతానికి కలిసికట్టుగా శ్రమిద్దాం

## వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, ఆగస్టు 22 (నేటి శుభోదయ): వైఎస్సార్ సీపీ బలోపేతానికి కలిసి కట్టుగా శ్రమిద్దామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం లో మండల కన్వీనర్ లు, నియోజకవర్గ అనుబంధ కమిటీ విభాగాల సభ్యులు తో విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి వివిధ పదవులతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గుర్తింపు ఇచ్చామన్నారు. అన్ని గ్రామాల్లో సామాజిక వర్గాల ప్రకారం ఉత్సాహంగా పనిచేసే కార్యకర్తలను గ్రామాల్లో, బూత్ కమిటీల్లో గుర్తించాలని సూచించారు. ఈ జాబితాను త్వరలోనే పూర్తి చేయాలన్నారు. పదవులు కేటాయించిన వారంతా గ్రామస్థాయిలో కార్యకర్తలతో మమేకమై పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొనేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు అబద్ధపు హామీలను మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు దివాణం, శిడగం వెంకటేశ్వరరావు, నరాల శ్రీను, రామిశెట్టి నాని, గుడాల వెంకటరత్నం, సరమర్ల మధుబాబు, గొల్లు వెంకటరమణ, దేవ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన గోడు ఒకరి మృతి



మచిలీపట్నం, ఆగష్టు 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మచిలీపట్నం రాడార్ కేంద్రం వద్ద గోడ కుప్పకూలిపోవడం వలన శిథిలాల కింద ఇరుక్కుపోయిన ఇద్దరు కార్మికులు శిథిలాల కింద ఇరుక్కున్న వారిలో ఒకరు మృతి. మరొకరికి తీవ్ర గాయాలు. మృతి చెందిన వ్యక్తి మచిలీపట్నం బలరాముని పేటకు చెందిన వ్యక్తి రాజు అని తెలుస్తుంది.గాయపడిన వ్యక్తి పల్లె తాళ్ళపాలెం కు చెందిన అంకాని వెంకన్న.గాయపడిన వ్యక్తి అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భవనం నిర్మించడానికి ఫూటింగ్ తీస్తూ ఉండగా ప్రక్కన ఉన్న గోడ కూలిపోయి మా మీద పడిపోయిందని, మేము ఇద్దరం ఆశిథిలాల కింద ఇరుక్కుపోయాము అని తెలిపారు. ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని విచారణ చేస్తున్నారు.

# శిథిలావస్థలో జోర్పూర్ ప్రాథమిక పాఠశాల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగస్టు 22(నేటి శుభోదయ): నందిపేట్ మండల కేంద్రానికి అనుకొని ఉన్న జోర్పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది.. ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉండగా ఇందులో సుమారు 25 మంది విద్యార్థిని,విద్యార్థులు చదువుతున్నారు.. కేవలం ఒకే గది ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.. గదిలో పైపెచ్చు ఊడిపడడంతో విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.. గోడలు కూడా పగులు వచ్చాయి.. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విద్యార్థులు వేడుకుంటున్నారు

## జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన

# డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ

## ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ కు సన్మానం.



మంథని/గోదావరిఖని, ఆగష్టు-22 (నేటిశుభోదయ): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు డైరెక్టర్ ఇ అండ్ ఎం గా ఉన్న సత్యనారాయణ సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన సంధర్భంగా ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ లు డైరెక్టర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిడికె 11వ ఇంక్లైన్ సింగరేణి లో పెద్ద మిషన్ మైనింగ్ అని ఎక్కువ సంఖ్యలో కార్మికులు క్రమ శిక్షణ తో విధులు నిర్వహిస్తున్నారని వారందరికి అభినందనలు తెలుపుతున్నానని, నన్ను సన్మానించిన ఏఐటియుసి ఫిట్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు అని, ఈ మైన్ లో ఫిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించానని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కార్మికులందరు కష్టపడి ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ ను పది కాలాల పాటు రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కు సన్మానం చేయడం జరిగిందని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. డైరెక్టర్ తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజెందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో..ఇంకుడుగుంతలు ప్రారంభం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహా

## ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి: కేఎల్ఆర్

## ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో






పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ.... వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం గాజులపల్లి నరసింహ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర - 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం. పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ వాట్సాప్ లో మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# శిశు మరణాలపై జిల్లా స్థాయి సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిశు,చిన్న పిల్లల మరణాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.జిల్లాలో ఏపీహెచ్సీలో కూడా ఎటువంటి శిశు,చిన్న పిల్లల మరణాలు జరగవద్దని వైద్యాధికారులు సూపర్వైజర్ స్టాఫ్,ఏఎన్ఎంలు,ఆశాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ 12 వారాల లోపు నమోదు చేసుకొని రక్తహీనతను బరువును సమీక్షిస్తూ పోషకాహారం పై అవగాహన కలిగించి నాలుగు సార్లు వైద్యుని చేత పరీక్షలు,టిడి టీకాలు ఇప్పించాలన్నారు లేనిచో తక్కువ బరువుతో శిశువులు జన్మించి మరణించే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి గర్భిణీ స్త్రీకి అవగాహన కలిగించాలని ఎక్స్క్లూజివ్ బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇప్పించాలని తెలియజేశారు.గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం అమ్మవారి ఇంటికి వెళ్లిన మదర్ ఇన్,మదర్ అవుటుగా గుర్తించి అక్కడ ఉన్నటువంటి ఆశాలు లేదా ఏఎన్ఎం లకు ఫోన్ ద్వారా తెలియజేసి వారికి ఎటువంటి ప్రమాదకర లక్షణాలు కనిపించిన వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలాగా ప్రణాళిక రచించాలని తెలియజేశారు.గర్భిణీ స్త్రీలను బర్త్ ప్లానింగ్ లో భాగంగా ముందుగానే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శిశు మరణాలపై సమీక్ష ఉంటుందని అందరూ పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ అశోక్,నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ డాక్టర్ అంజన,ఆర్మూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్,పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్వేత,ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుండి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,డాక్టర్ నవీన్,స్త్రీవైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,మత్తు వైద్యులు డాక్టర్ సుజయ్ కుమార్,ఏవో రాజేశ్వర్,సిడిపిఓ సౌందర్య, డిహెచ్ఈ లు ఘనపూర్ వెంకటేశ్వర్లు,మనోహర్,వినోద్,8 పీహెచ్సీల నుండి వైద్యాధికారులు సూపర్వైజర్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# మాల్ వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్.

## కూలీల శ్రమ దోపిడీని అరికట్టాలి.

## కూలీల అడ్డాలున్న ప్రదేశాలను లేబర్ కమిషనార్ పర్యటన చేయాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 22: శుక్రవారం మాల్ పట్టణ కేంద్రంలో అడ్డా కూలీలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,మాల్ వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డా కూలీల పరిస్థితి పై సర్వే చేయడంజరిగింది,మాల్ సెంటర్ రెండు జిల్లాలు



కలుపుకొని పెద్ద వ్యాపార కేంద్రంగా వుంది,ఇతర రాష్ట్రాలు ఛతిస్ గడ్,ఓరిస్సా, బీహార్ ,మధ్య ప్రదేశ్ రాష్టాల నుండి వలస వచ్చి కూలి పనిచేస్తున్నారు. రోజు కూలీలు సుమారుగా, 200నుండి 300 వరకు బిల్డింగ్ సెంట్రింగ్ పెయింటర్స్ తదితరులు అడ్డాలమిదికి రాకుండా గుత్తే దార్లు ఇండ్లకాడి నుండి పనికి వెళుతుంటారు,దిని వలన శ్రమ దోపిడీ జరుగుతుంది,ఇంత పెద్ద వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డాలు లేకపోవడం, గమనార్థం వెంటనే కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి. ఇతర రాష్ట్రాల నుండి పొట్ట చేత పట్టుకొని బతుకుదెరువు అనివాస్తే ఇక్కడ వున్నా కొంత మంది,గుత్తే దార్లు కూలీలను అర్థిక వనరుగా ఉపయోగించు కుంటున్నారు.మీకు పని కల్పిస్తామనివారిని,వారి గుప్పెట్లో పెట్టుకొని పనికి పంపించి మేస్త్రిలు ఇచ్చిన కూలి ఇవ్వకుండా వారి రెక్కల కష్టం నుండి కొంత దోచుకొని తక్కువ కూలి ఇస్తున్నారని మాదృష్టికి వచ్చింది.ఇతర రాష్ట్రాల నుండి వచ్చినవారు,తక్కువ కూలికి చేస్తున్నారని లోకల్ కూలీలకు పని చెప్పడం లేదు,పని చెప్పిన తక్కువ కూలి ఇస్తున్న పరిస్థితి వుందని మాదృష్టికి వచ్చింది,ఈ పరిస్థితుల వలన లోకల్ కూలీలకు పని దొరకడం లేదని తెలిసింది కాబట్టి ఇట్లాంటి గటనాలపై కూలీల అడ్డాలపై లేబర్ కమిషనార్ పర్యటించి,శ్రమ దోపిడీ అరికట్టాలి. కూలీల అడ్డాలు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి యాదయ్య,శ్రీశైలం,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బోనాలతో నీ సన్నిధికి వచ్చాం ఆశీర్వదించి తల్లి

## కొండారెడ్డిపల్లి లోఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు



( నేటి శుభోదయ ప్రతినిధి షాద్ నగర్ ఆగస్టు 22:): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ఘనంగా పోచమ్మ అమ్మవారికి గ్రామ పెద్దల సమక్షంలో బోనాలు జరిపించడం జరిగింది గ్రామంలోని ప్రజలు బోనాలతో అమ్మవారి మొక్కుబడులను తీర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచులు పల్లె స్వాతి బాలేశ్వర్,రాజు, మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్,శివకుమార్,గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి,కుమ్మరి సత్యనారాయణ,శ్యాం కుమార్,తిరుపతి రెడ్డి,సూరం శేఖర్ బుర్రి మల్లేష్ గౌడ్,ఉడిత్యాల వెంకటేష్,కుమ్మరి కరుణాకర్,వంగూరి జంగయ్య,వట్టెల జంగయ్య,మల్లేష్, శంకర్,బండ మల్లేష్ గ్రామ యువకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్,శేఖర్ అమర్నాథ్ రెడ్డి,వరుణ్ గౌడ్ గ్రామ ప్రజలు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించి గ్రామం కు గ్రామం యొక్క ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడు ఉండాలని సుఖశాంతులతో జీవించాలని కోరడం జరిగింది...

# బుద్వేల్ గ్రామం శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అన్నదానం:చైర్మన్ కోరని శ్యామ్



రాజేంద్ర నగర్,ఆగస్టు 22(నేటి శుభోదయ):అమావాస్య రోజున అమ్మవారి ఆలయంలో అన్నదానం చేయడం వల్ల పూర్వీకుల ఆత్మలకు శాంతి లభిస్తుందని బుద్వేల్ గ్రామంలోని శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయ చైర్మన్ కోరని శ్యామ్ తెలిపారు.శనివారం అమావాస్యను పురస్కరించుకొని కట్టమైసమ్మ దేవాలయంలో సాయంత్రం ఏడు గంటలకు అన్నదాన వితరణ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు భూలోకానికి,ఆధ్యాత్మిక లోకానికి మధ్య ఉన్న అడ్డంకులు సన్నగా ఉంటాయి.కాబట్టి అన్నదానం చేయడం ద్వారా మరణించిన పూర్వీకులకు ఆహారాన్ని అందించవచ్చు, తద్వారా వారు మోక్షం పొందుతారని సూచించారు. అన్నదాన ప్రాముఖ్యత,పూర్వీకులకు శాంతి..పూర్వీకులను గౌరవించడానికి అమావాస్య ఒక ముఖ్యమైన రోజు,వారి ఆత్మలు శాంతించి,ఆశీర్వాదాలు అందించడానికి అన్నదానం ఒక శక్తివంతమైన మార్గం అన్నారు. ఆధ్యాత్మిక ప్రయోజనాలు..ఈ పవిత్రమైన రోజున అన్నదానం చేయడం వల్ల దైవిక ఆశీర్వాదాలు లభిస్తాయని నమ్ముతారు అని పిలుపునిచ్చారు. ఆహార దానం..ఆహారాన్ని దానం చేయడం పుణ్య కార్యంగా భావిస్తారు.అన్నదానం ఎలా చేయాలి.అన్నదాన ప్రాజెక్టులకు విరాళం..వివిధ స్వచ్ఛంద వంటి సంస్థల ద్వారా పేద పిల్లల కోసం అన్నదాన ప్రాజెక్టులకు విరాళాలు ఇవ్వడం ద్వారా మీరు పుణ్యం పొందవచ్చు అని తెలిపారు.ఆధ్యాత్మిక కర్మలు..ఆహార దానంతో పాటు,ఈ రోజున ఇతర ఆధ్యాత్మిక కర్మలు,వేడుకలను నిర్వహించడం కూడా మంచిదని నమ్ముతారని ఆయన సూచించారు.





# చేతిపంపులకు మరమ్మత్తులు



ముత్తారం:నేటి శుభోదయ-22: ముత్తారం మండలంలోని పలు వార్డులలో ఉన్న చేతి పంపులలో నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సురేష్ కు గ్రామ పెద్దలు తెలుపగా వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ కు తెలియజేసి చేతిపంపులకు మరమ్మత్తులు చేయించారు.దీంతో గ్రామ ప్రజలకు నీటి సమస్య తీరిందని గ్రామ ప్రజలు ఎంపీడీవో సురేష్ కు,కార్యదర్శి నరేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

## గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు.





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: శుక్రవారం ఆర్టీఓ ఆఫీస్ రోడ్ లో జరుగుతున్న సెంట్రల్ డివైడర్ పనులను, రెడ్డిపాలెం, గోరంట్ల, శ్రీనగర్, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులను, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను, రోడ్ల, డ్రైన్ల ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నగరంలో జరుగుతున్న డ్రైన్లు, రోడ్లు, కల్వర్టు, డివైడర్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తమ క్షేత్ర స్థాయి పర్యటనల్లో నాణ్యతా లోపాలు గుర్తిస్తే సంబందిత ఎమినిటి కార్యదర్శి, ఏఈలపై కఠిన చర్యలు తీసుకుంటామని



స్పష్టం చేశారు. ఇప్పటికే సిద్ధార్ధ ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసర్ల ద్వారా క్వాలిటీ పరీక్షలు చేయిస్తున్నామన్నారు. రెడ్డిపాలెం, గోరంట్ల ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, శివారు ప్రాంతాల్లోని భవన నిర్మాణదారులు తప్పనిసరిగా డ్రైన్ ని మేజర్ డ్రైన్ వరకు నిర్మాణం చేయాలన్నారు. పట్టాభిపురం మెయిన్ రోడ్ లోని జిఎంసి షాపింగ్ కాంప్లెక్స్ ని పరిశీలించి, షాప్ ల అద్దెలు, లీజు గడువుపై రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అలాగే రోడ్లపై ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయం దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో ఆహారం నాణ్యత, రుచిపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమాని ప్రారంభించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ): శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నటువంటి పి ఎస్ ఓ (పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ల) శిక్షణ కార్యక్రమంను పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించగా ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వి ఐ పి ల భద్రతా నేపథ్యంలో సేవలు అందించే పి ఎస్ ఓ ల పాత్ర అత్యంత ముఖ్యమైనది. కావున మీ నైపుణ్యాలను మెరుగుపరచడానికి,అత్యాధునిక విధానాలపై అవగాహన కల్పించడానికి,ఇంకా అత్యవసర పరిస్థితుల్లో మీరు తీసుకోవలసిన చర్యలపై స్పష్టత ఇవ్వడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది అని అందుకోసమే ఈ శిక్షణ ఏర్పాటుచేయబడింది అని అన్నారు.ఈ శిక్షణలో మీరు పొందే జ్ఞానం,అనుభవం మీ బాధ్యతల్ని మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు దోహదపడుతుంది.ప్రతి పి ఎస్ ఓ అధిక నైపుణ్యంతో,పట్టుదలతో,నిబద్ధతతో ముందుకు వెళ్ళడానికి ఉపయోగపడుతుంది అన్నారు.మీ భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.కావున ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంను ప్రతీ పి ఎస్ ఓ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ఏ ఆర్ ఏ.రామచంద్ర రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,తిరుపతి,సతీష్,శేఖర్ బాబు,పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఉత్తమ కానిస్టేబుల్ కు రివార్డు అందజేత



ముత్తారం:నేటి శుభోదయ:22:: ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన కల్వచర్ల రమేష్ రామగుండం కమిషనరేట్ పరిధిలోని అంతర్గాం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గతంలో 15 కిలోల గంజాయి చాకచక్యంగా పట్టుకున్న సందర్భంగా శుక్రవారం రామగుండం కమిషనరేట్ లో సిపి అంబటి కిషోర్ చేతుల మీదుగా రివార్డును అందుకున్నారు.రివార్డ్ అందుకున్నందుకు కానిస్టేబుల్ రమేష్ సిపి కి ధన్యవాదాలు తెలిపారు.

## షాద్ నగర్ నియోజవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి

### షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్

### రాష్ట్రా నాయకులను కలిసిన రాజు నాయక్



షాద్నగర్,ఆగస్టు22(నేటిశుభోదయ): షాద్ నగర్ లో జనసేన పార్టీ బలోపేతానికి శాయశక్తుల పనిచేస్తానని షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్ అన్నారు.హైదరాబాద్ లోని తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి,జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్ వేమూరి శంకర్ గౌడ్,ప్రచార కార్యదర్శి అర్కె సాగర్ హాజరయ్యారు.ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్ హాజరై రాబోయే రోజులో షాద్ నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని రాష్ట్ర నాయకులకు రాజు నాయక్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.అనంతరం పద్మ విభూషణ్ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 23,24 తేదీలలో ఐసీఎన్ అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు

# 'డెక్కన్ అప్‌రైజింగ్ 2025' కు హైదరాబాద్ ఆతిథ్యం

రాజేంద్ర నగర్,ఆగస్టు 22(నేటి శుభోదయ):అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23,24వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు,డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు.ఈ వివరాలు తెలిపేందుకు శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ,విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు.ఈ రెండు రోజుల యాక్షన్



ప్యాక్‌ఈవెంట్‌కు వెల్‌వర్స్‌డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు.ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు.వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్,ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు.భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచురల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు.అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ..కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్,బాడీబిల్డింగ్,మహిళల కోసం బికినీ,ఫిగర్,ఫిట్‌నెస్ మోడల్,స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు.వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్,ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్,గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు.ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్,అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు,లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు,స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ-డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్ఈడీ స్టేజ్ ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు




ప్రదర్శించనున్నామని తెలిపారు.ఇది అథ్లెట్లకు,ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందన్నారు.మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్,మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు.23,24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు.వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు.ఈ పోటీలకు ఐసీఎన్ ఇండియా ఛానెల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచరల్ అథ్లెట్లకే అనుమతి ఉందన్నారు.అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసీఎన్ యాంటీ-డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు.ఇందులో వేసే ఆఫ్-సీజన్ టెస్టులు,ఇన్-సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్,వెల్‌వర్స్‌డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య సేథ్ పాల్గొన్నారు. ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్‌డొనాల్డ్ స్థాపించారు.మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్.ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది.30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది.'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్‌నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్‌లో న్యాయం,నిజాయితీ,అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఐసీఎన్ ఇండియా గురించి ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి.ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా,హైదరాబాద్, ఢిల్లీ,ముంబై,చెన్నై,సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్‌నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది.త్వరలోనే పిల్లల పోటీలు(కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.టైటిల్ స్పాన్సర్ వెల్‌వర్స్‌డ్ గురించి భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్‌నెస్ బ్రాండ్ వెల్‌వర్స్‌డ్.ఇది




మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ..ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది.అథ్లెట్లకు వేదికపై,వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి: 9959154371 / 9963980259.

# పెన్షన్ నిలిపివేయడం చట్ట విరుద్ధం :: ఏపీ హైకోర్టు

నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ( ఎన్ఓఎస్ం.18874/2020 - బ్యాచ్, జస్టిస్ బట్టు దేవానంద్, డిటి.27.09.2021) ఆధారంగా.. అమరావతి :: పెన్షన్‌లు ఆపివేయడం లేదా కొత్త అర్హులైన వారికి మంజూరు చేయకపోవడం చట్ట విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. వృద్ధాప్య, విధవ, వికలాంగ మరియు ఇతర సోషల్ సెక్యూరిటీ పెన్షన్‌లు అర్హులైనవారికి ఇవ్వకపోవడంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషనర్ల వాదన ప్రకారం, వారు అన్ని అర్హతలు పూర్తి చేసినప్పటికీ, అధికారుల తప్పుడు నిర్ణయాల వల్ల పెన్షన్ నిలిపివేయబడింది. కొంతమంది పిటిషనర్లు సంవత్సరాలుగా పెన్షన్ పొందుతున్నా, ఎటువంటి నోటీసు లేకుండా ఆపివేసారని ఫిర్యాదు చేశారు.

జస్టిస్ బట్టు దేవానంద్ గారి సింగిల్ బెంచ్ తీర్పు ప్రకారం: ఒకసారి పెన్షన్ మంజూరు చేసి, అర్హత నిర్ధారించిన తర్వాత, దానిని ఆపడం కుదరదు.

ఎవరైనా లబ్ధిదారులు తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చారని అనుమానం ఉంటే, ముందుగా వాటిని ఇచ్చిన అధికారులపై విచారణ జరపాలి. విలేజ్ వాలంటీర్ లేదా సచివాలయ స్టాఫ్ రిపోర్ట్ ఆధారంగా పెన్షన్ నిలిపివేయడం అన్యాయం, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. కోర్టు రాజుల సాహు. ప్రిన్సిపాల్ సెక్రటరీ, పంచాయతీ రాజ్, గవర్నమెంట్. ఆఫ్ ఏపి. (2020) కేసులో ఇచ్చిన తీర్పును మరోసారి ధృవీకరించింది: ఎటువంటి నోటీసు లేకుండా పెన్షన్ నిలిపివేయడం చట్ట విరుద్ధం.. వివక్షాత్మకమైనది, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 - 21 ఉల్లంఘన.

### హైకోర్టు ఆదేశాలు ::

1. ఇప్పటికే ఆపివేసిన పెన్షన్ -వెంటనే పునరుద్ధరించి, ఆపిన తేదీ నుండి చెల్లించాలి. 2. అర్హత నిర్ధారణ -సంబంధిత ఎంపీడీఓ / పంచాయతీ సెక్రటరీ / వీఆర్వో లబ్ధిదారుల పత్రాలు ఒక వారంలో పరిశీలించాలి. 3. కొత్త దరఖాస్తులు -21 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి ( గవర్నమెంట్. మెమో No.1071245/RD.I/A1/2020, Dt.27.01.2020 ప్రకారం). 4. ఎవరికి పెన్షన్ ఇవ్వకపోతే - కారణాలు రాతపూర్వకంగా లబ్ధిదారులకు తెలియజేయాలి.

### కోర్టు స్పష్టంగా పేర్కొంది::

పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే అనుగ్రహం కాదు, సోషల్ సెక్యూరిటీ హక్కు. ఒకసారి అర్హత నిర్ధారణ జరిగాక, సరైన కారణం లేకుండా దానిని నిలిపివేయడం చట్ట విరుద్ధం మరియు రాజ్యాంగ విరుద్ధం.. శ్రీనివాసరావు బాదినీడి

## బిఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ మండల కార్యదర్శి రమేష్

దమ్మపేట ప్రతినిధి దొడ్డావినోద్ నేటి శుభోదయ-సెప్టెంబర్ మొదటి వారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేటీఆర్ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. 24వ తేదీ కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో 10 గంటలకు జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని ఎల్.ఎల్.బి,ఎల్ఎల్ఎం పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ): తెలంగాణ విద్యాలయ పరిధిలోని,ఎల్.ఎల్.బి - ఎల్.ఎల్.ఎం నాలుగవ -సెమిస్టర్ రెగ్యులర్ (థియరీ - ప్రాక్టికల్) పరీక్షలు సెప్టెంబర్-2025 నెలలో నిర్వహించబడును.పరీక్ష ఫీజు చెల్లింపు,దరఖాస్తు ఫారముల సమర్పణకు అపరాధ రుసుము లేకుండా 28.08.2025 వరకు,100/- అపరాధ రుసుముతో 01.09.2025 చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ తెలిపారు. 1 ఎల్.ఎల్.బి (అన్ని సబ్జెక్టులకు కలిపి )రూ.600/- 2 ఎల్.ఎల్.ఎం (అన్ని సబ్జెక్టులకు కలిపి ) 600 ఉంటుందని పరీక్షల కంట్రోలర్ తెలిపారు. పూర్తి వివరాల కోసం తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగింది

# పరిశుభ్ర, ఆరోగ్యంపై అవగాహన కల్పించండి

### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంకండి

### చిన్నారులకు పరిశుభ్రత అలవాటుగా మారాలి

### తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి

### టీడీపీ శ్రేణుల సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: విద్యా సంస్థలు, గృహ సముదాయాలు, పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని టీడీపీ కేడర్ కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. మీ ప్రాంతాల్లో పాఠశాలలు, ఇతర సముదాయాల్లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై అవగాహన కల్పించాలని సూచించారు. చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతున్నందుకు జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఎక్కువ మంది బాధ పడుతున్నారని తెలిపారు. ప్రతి రోజూ వేడి నీళ్లు తాగాలని, తల్లిదండ్రులు కూడా వీటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సూచించారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు చిన్నారులకు స్వచ్ఛత, ఆరోగ్యంపై ప్రతి రోజూ వివరిస్తూ ఉంటే అదే క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ శ్రేణులు ముందుండాలని సూచించారు.



## సినీ చరిత్రలో చిరు అధ్యాయం సువర్ణలిఖితం ఎమ్మెల్యే నసీర్

### నటుడిగానే కాకుండా సమాజ సేవకుడి ఆదర్శం

### తెలుగు సినిమాను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నటుడు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

### నియోజకవర్గంలో ఘనంగా చిరు జన్మదిన వేడుకలు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అధ్యాయం సువర్ణలిఖితమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలోపాటునియోజకవర్గ వ్యాప్తంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని కొనియాడారు. పాతతరం, కొత్తతరానికి వారధిగా తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. వెండి తెరపై చిరంజీవి స్టెప్పులకు ఉర్రూతలూగని వారంటూ లేరని, అందరూ ఆయన అభిమానులేనని పేర్కొన్నారు. కేవలం నటుడుగానే కాకుండా బ్లడ్ బ్యాంక్ ద్వారా వేల మందికి సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడని చెప్పారు. స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి నలుగురిలో ఒక్కడిలా కాకుండా నలుగురికీ తానే మార్గదర్శకునిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని అన్నారు. చిరంజీవి వ్యక్తిత్వం, సహనం ఆయనకు కీర్తిని సంపాదించిపెట్టాయని తెలిపారు. చిరంజీవి సినిమా అంటే ఒక ఎమోషనల్ అని, అది కేవలం రెండున్నర గంటల సినిమా మాత్రమే కాదని అన్నారు. ఆయన సినిమాలు వినోదమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు నగరంలో నిర్వహించనున్న కార్యక్రమాల కౌన్సిల్ సమావేశం చేసిన ఎమ్మెల్యే నసీర్ అహ్మద్,మేయర్ కోవెలమూడి రవీంద్ర మరియు గుంటూరు నగరం మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసరావు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు నగరంలో నిర్వహించనున్న వివిధ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు కార్పొరేటర్లు మరియు నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్లకు అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో ఇంచార్జి %రాజు% సుందర్రామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎంహెచ్ఓ రామారావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# మణికొండలో వర్షానికి కూలిన ఇండ్ల కుటుంబాలకు ఆదుకోండి:అందే లక్ష్మణరావు



రాజేంద్రనగర్,ఆగస్టు 22 (నేటి శుభోదయ):మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గత వారం మేఘాల విస్ఫోటనం వలన ఉరుములతో కూడిన భారీ వర్షపాతం నమోదు కావడం జగమెరుగిన సత్యం కాగా అందుకు తగ్గట్టు డ్రైనేజ్ నీటి పారుదల సదుపాయం సరిగా లేనందు వలన స్థానికులు నానా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడం కూడా సర్వ సాధారణ విషయ అయిందన్నారు.స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేక పోవడం వలన అది కాస్తా కూలడం పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం,కుటుంబీకులు కట్టు బట్టలతో బయట పడడం,వారికి ప్రభుత్వ పరంగా ఏమైనా సహాయ సహకారాలు అందావా,లేవా ?.ప్రహరీగోడ కూలడంపై ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏమిటో ? సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసు కోన్నారా ? నిమ్మకు నీరెత్తిన్నట్టు విధానాన్ని పాటించారా,ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ఏమిటో వివరముగా ప్రజలకు తెలుపాలని,ఈవిషయమై ఆలయ నిర్వాహకులకి మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా ?.చిత్రపురి కాలనీ కైరోస్ స్కూలు ప్రక్కన గల పెద్ద గోడ కూలడం,అందుకు అధికారుల ప్రతి స్పందన ఏమిటో ? సంబంధిత కమిటీ వారికి మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా.?ఇకపోతే ఆ ప్రక్కనే ప్రధాన రోడ్డు వారగా ఉన్న పెద్ద గోడ కూడా ఒక వైపుకు ఒరిగి ఉండి పటిష్టముగా లేనందు వలన ఎప్పుడైనా కూలవచ్చని స్థానికులు బయన్దోనలకు గురవుతూ తెలిపారు.అందుకు గాను తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని ఎడల అనుకోని ప్రమాదం జరగవచ్చునీ స్థానికులు వాపోతూ ప్రజా సంక్షేమ కోరి అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,తదితర అన్ని విషయాలు సవివరముగా ప్రజలకు తెలియ పరచాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు.అనంతరం సంబంధిత విషయాలపై చట్ట పరిధి ప్రకారం వివరాలు సేకరించే నిమిత్తం అర్జీ కూడా దాఖలు చేయడం జరిగిందన్నారు.







# ప్రభుత్వ అధికారుల సూచన మేరకు అనుమతి తీసుకుంటేనే వినాయక మండపానికి పర్మిషన్

## కలెక్టర్ సి నారాయణరెడ్డి.



రాజేంద్రనగర్,ఆగస్టు 22 (నేటి శుభోదయ): వినాయక చవితికి మండపాలలో ప్రతిష్టించే వినాయక ప్రతిమలకు ప్రభుత్వ అధికారుల సూచన మేరకు అన్ని అనుమతులు తీసుకుంటేనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి వెల్లడించారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధ్యక్షతన భాగ్యనగర్ గణేష్ సమితి వివిధ శాఖలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్,గోవింద్ రాటి, ఆలయ భాస్కర్,వైకుంఠం,రాజేంద్ర అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్ పాల్గొని రాబోయే వినాయక చవితి సంబంధించి పల్లె చెరువు పత్తికొండ అభివృద్ధి కొరకు అన్ని శాఖలతో కోఆర్డినేట్ చేసి గత సంవత్సరం కంటే ఇంకా మెరుగైన దిశగా పనిచేయాలని కోరడం జరిగిందన్నారు.



# పాత్రికేయులు సమాజానికి చేస్తున్న సేవలు గొప్పవి

## పాత్రికేయుల ఐక్యమత్యం ముఖ్యం.

## పాత్రికేయుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తాం.




అనంతపురం ఆగస్టు 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, జర్నలిస్ట్ అసోసియేషన్( ఆఫ్) ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ, కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఇండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం కొత్త విధానం తేవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల రద్దుతో కనీస వేతనాలను సైతం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త విధానం అమలు చేయడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో వేజ్ బోర్డు అమలుచేయకుండా తాత్సారం చేయడాన్ని ఖండించారు. కార్మిక శాఖ ఇందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గతంలోని సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలని కోరారు.మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట పనిచేసే సంస్థ నుంచి ఇంటి వరకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నా కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే సమాచార శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు గత కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి సమర్పించారు. చర్చల అనంతరం జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాల కోసం కొత్త విధానం తేవాలనీ, మీడియా స్వేచ్ఛను కాపాడాలనీ, కొత్త అక్రిడిటేషన్లను మంజూరు చేయాలనీ, చిన్న, మధ్య తరహా పత్రికల సమస్యలను పరిష్కరించాలన. సత్య సాయి జిల్లాలో గల మండలాలనుంచి విచ్చేసిన విలేకరులు అలాగే అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు..




# మహిళా పోలీసుల మూడు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా పోలీస్ అకాడమీలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్



## మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మహిళా పోలీస్ సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## శాంతి భద్రతల సంరక్షణలో రాష్ట్రం నెంబర్ వన్.. పోలీస్ సిబ్బంది జీవితాలు పణంగా పెట్టి సేవలందిస్తున్నారు.

## శాంతిభద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం

## విద్యా విధానంలో కొత్త ఒరవడి

హైదరాబాద్,ఆగస్టు 22 (నేటి శుభోదయ):మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది,మూడు రోజుల సదస్సు



ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు.నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని,మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని,రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసుతో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు.నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు,యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు.మహిళా



పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం,ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు.రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు.ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే,పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి,అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు.అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు,ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు.పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు.పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు,పోలీస్ స్టేషన్ లు,సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా



ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు.25 ఎకరాల విస్తీర్ణంలో,200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు.పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు.సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి,రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు,ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని,పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ రాష్ట్రం మనది దీన్ని రక్షించుకునే వాతావరణం ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని వర్క్ షాప్ లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 22: శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న



నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించార ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తూ కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులుఓ పాల్గొన్నారు.

# ఎవరికీ నిరుత్సాహం అవసరం లేదు!...

## కూటమి ప్రభుత్వంలో ఆర్-ఆర్ పునరావాసం!...

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు!

## ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో

## పోలవరం నిర్వాసితుల కల నెరవేరుతుంది!...

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ !...





వి.ఆర్.పురం, ఆగస్టు 22(నేటి శుభోదయ ప్రతినిధి) పోలవరం నిర్వాసితులు ఎవ్వరూ నిరుత్సాహ పడొద్దని అందరికీ న్యాయం జరుగుతుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, చెప్పారు. శుక్రవారం అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,ఆదేశానుసారం మండల నాయకుల ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నాయకులతో కలిసి పర్యటించడం జరిగిందిని జనసేన పార్టీ యూత్ నాయకులు ముంజపు సాయిరాం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డిగూడెం,వడ్డిగూడెం కాలనీ, పాతరాజుపేట గ్రామాలలో గల వరద బాధితులతో మాట్లాడడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,నేతృత్వంలో నడుస్తున్న కూటమి ఈ ప్రభుత్వంలో త్వరలో మనందరికి న్యాయం జరుగుతుందని,



ఆశాభావం వ్యక్తంచేశారు. ఎవరు అధైర్యాపడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వంలో త్వరలో పూర్తి స్థాయిలో ఆర్-ఆర్ ప్యాకేజి,పునరావాసం కల్పిస్తారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుకొత్తూరి శేషు, మాచర్ల వేణుబాబు, ముంజపు శ్రీరామ్, పెట్ట రాంబాబు, కదుపు రాజు,బొర్రా సూరి, నిర్వాసితులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోలీస్ కమిషనర్

## ప్రాజెక్టుపై సందర్శకుల తాకిడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు



(నేటి శుభోదయ ప్రతినిధి) : తేది: 21-8-2025 నాడు సాయంత్రం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్.,పోచంపాడు గ్రామం లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ యొక్క వివరాలు ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది, ప్రాజెక్ట్ గేట్లు ఓపెన్ చేసే అవకాశం ఉన్నదున గోదావరి పరివాహక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది.కావున ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసరప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు,గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు,రైతులు,సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేయడం జరిగింది. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్8712659700సంప్రదించాలని తెలియజేశారు. ఇట్టి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుపై పర్యటకుల సందడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని,వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వై.వెంకటేశ్వర రెడ్డి,ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి,మెండోరా ఎస్సై జె.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా పోచమ్మ అమ్మవారికి గ్రామ పెద్దల సమక్షంలో బోనాలు జరిపించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయాలకు చేరుకున్నారు.గ్రామంలోని ప్రజలు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి బోనాలతో అమ్మవారి మొక్కుబడులను తీర్చుకోన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు పల్లె స్వాతి బాలేశ్వర్ , రాజు , మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్ , శివకుమార్ , గ్రామ శేఖర్ రెడ్డి, కుమ్మరి సత్యనారాయణ , శ్యాం కుమార్ , తిరుపతి రెడ్డి , సూరం శేఖర్ , బుర్రి మల్లేష్ గౌడ్ ,ఉడిత్యాల వెంకటేష్ , కుమ్మరి కరుణాకర్ , వంగూరి జంగయ్య , వట్టెల జంగయ్య ,మల్లేష్ , శంకర్ , బంద మల్లేష్, గ్రామ యువకులు శ్రీనివాస్ రెడ్డి , ప్రవీణ్ గారు శేఖర్ , అమర్నాథ్ రెడ్డి , వరుణ్ గౌడ్ గ్రామ ప్రజలు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించి గ్రామ ప్రజల్ని అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడు ఉండాలని సుఖశాంతులతో జీవించాలని కోరడం జరిగిందన్నారు.

## సంతాపూర్ లో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం

### నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పవిత్రమైన సందర్భాలలో పాల్గొనడం ఎంతో అనందదాయకమన్నారు.ఈ వేడుకలో భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహెూత్సవం లో పాల్గొని నరసింహస్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.కార్యక్రమంలో సంతపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్,సాజీద్,నరేందర్ రెడ్డి,కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, రజినీకాంత్ గౌడ్ గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు..



## పనుల జాతర - 2025



మంథని రూరల్, ఆగష్టు-22 (నేటిశుభోదయ): మంథని మండలంలోని గ్రామపంచాయతీ లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల పండుగ జాతరను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 35 గ్రామపంచాయతీలలో 36 పనులను ప్రారంభించడం జరిగింది. ఈ పనుల పండుగ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గొర్రెల షెడ్డు నిర్మాణాన్ని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదల వెంకన్న ఆధ్వర్యంలో , పుట్టపాక లో ప్యాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అంతేకాకుండా సిరిపురం మల్లేపల్లి గ్రామపంచాయతీలలో 20 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామపంచాయతీ భవనాన్ని ఎంపీడీవో శశికళ,డి ఎల్ పి ఓ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి , పంచాయతీరాజ్ ఇంజనీర్ అనుదీప్ అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు , పంచాయతీ కార్యదర్శులు ,ఉపాధి హామీ సిబ్బంది , ఏపీవో సదానందం, జూనియర్ ఇంజనీర్ రాజేశం, మండల టెక్నికల్ అసిస్టెంట్స్ సారమ్మ , ప్రశాంత్ , మహిళా సంఘ సభ్యులు ,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ):(సిరికొండ): సిరికొండ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ నిజామాబాద్ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అరికెలా నర్సారెడ్డి 61 వ జన్మదిన సందర్భంగా అంగన్వాడి,దివ్యాంగుల పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్ల రాజారెడ్డి,దేగాం సాయిలు,బండారి నరేష్,గ్యామా శోభన్,మాజీ సర్పంచ్ చందర్ నాయక్,గరుగుల రాములు,మైలారం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారి నరేష్,ముషీర్,భాస్కర్ రెడ్డి,సల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 320 కిలోల గంజాయి స్వాధీనం

### గంజాయి రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 ) అనకాపల్లి జిల్లా పోలీస్ వి. మాడుగుల పోలీసుల దాడిలో రూ. 16 లక్షల విలువైన 320 కిలోల గంజాయి స్వాధీనం సీజ్ చేసిన వాహనాలు:

**ఆటో: ఏపీ 31టీడీ 2387**

**బైకులు:**

**1.హీరో స్ప్లెండర్ - ఏపీ 35 కే 9170**

**2.బజాజ్ ప్లాటినా - ఏపీ 39ఎస్ ఈ 8564**

**3.సుజుకి అవెనిస్ స్కూటీ - ఏపీ 39 క్యూ డి 2756**

**నిందితుల వివరాలు:**

ఏ ఒకటి. డుక్కెరి బుజ్జిబాబు, వయసు 45, ఎస్.టి (కమ్మర), వ్యవసాయం, పోర్లు గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 2. దలై చంటి బాబు, వయసు 27, ఎస్.టి (కమ్మరి), వ్యవసాయం, సవిడి మామిడి గ్రామం, గొమంగి పంచాయతీ, పెద్దబయల మండలం, ఏ.ఎస్.ఆర్ జిల్లా ఏ 5. కిల్లో కొండబాబు నాని, వయసు 21, ఎస్.టి (కొండ దొర), ఆటో డ్రైవర్, ఎడులగొండి గ్రామం, లగిసిపల్లి (ప), పాడేరు (మం) ఏ 6. పగి ఈశ్వరరావు, వయసు 29, ఎస్.టి (కమ్మర), ట్రాక్టర్ డ్రైవర్, తడివలస గ్రామం, శంకరం పంచాయతీ, వి. మాడుగుల మండలం ఏ 7. వంతల కిషోర్, వయసు 26, ఎస్.టి (కమ్మర), వ్యవసాయం, తడివలస గ్రామం, శంకరం పంచాయతీ, వి. మాడుగుల మండలం ఏ 8. వంతల సతీష్, వయసు 37, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 9. వంతల అశోక్, వయసు 23, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 10. వంతల నాగరాజు, వయసు 40, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 11. కిల్లో చిరంజీవి, వయసు 25, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, వెలం గరువు గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 12. కొర్ర చిన్నారావు, వయసు 34, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 13. వంతల గణేష్, వయసు 19, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 14. కొర్ర జగన్, వయసు 28, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 15. కొర్ర తిరుపతి, వయసు 45, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 16. పంగి రాంబాబు, వయసు 49, ఎస్.టి (కమ్మర), వ్యవసాయం, పాలకమమిడి గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం ఏ 17. కిల్లో సింహాద్రి, వయసు 27, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, వర్ధనపల్లి గ్రామం, తమ్మనగుల పంచాయతీ, చింతపల్లి మండలం ఏ 18. కొర్ర చంద్రరావు, వయసు 30, ఎస్.టి (పొర్జా), వ్యవసాయం, గొర్రెలమెట్ట గ్రామం, వంతల పంచాయతీ, జి. మాడుగుల మండలం

**కేసు వివరాలు:**

పక్కా సమాచారం అందిన నేపథ్యంలో, వి. మాడుగుల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎఎస్ఐ-767 మరియు సిబ్బంది బుద్దరేవు గ్రామ పరిసరాల్లో దాడులు నిర్వహించారు. దాడి సమయంలో, ఆటో ఏపీ 31టీడీ 2387 లోకి 320 కిలోల గంజాయి (16 బ్యాగుల్లో ప్యాక్ చేసి, రూ. 16 లక్షల విలువగల) లోడ్ చేస్తున్న 16 మందిని పట్టుకున్నారు. ఇంతకు ముందు నిందితుడు (ఏ ఒన్) యేలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ నం.75/2017, సెక్షన్ 8(సి) ర్/వ 20(బి)(ఐ)(సి), 25 న్ డీపీస్ చట్టం కింద కేసులో నిందితుడిగా ఉన్నాడు.

**నిందితుడు (ఏ టూ) క్రింది కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు:**

క్రైమ్ నం.90/2021, సెక్షన్ 20(బి)(ఐ) న్ డీపీస్ చట్టం, పడేరూ పోలీస్ స్టేషన్, క్రైమ్ నం.36/2025, సెక్షన్ 8(సి) ర్/వ 20(బి)(ఐ)(సి) న్ డీపీస్ చట్టం, అత్కూరు పోలీస్ స్టేషన్, క్రైమ్ నం.159/2021, సెక్షన్ 20(బి)(ఐ)(సి) ర్/వ 25, 8(సి) న్ డీపీస్ చట్టం, పడేరూ పోలీస్ స్టేషన్, క్రైమ్ నం.103/2023, సెక్షన్ 20(బి)(ఐ)(సి) ర్/వ 25, 8(సి) న్ డీపీస్ చట్టం, అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్. ఈ సందర్భంగా అనకాపల్లి ఎస్‌డీపీఓ ఎం. శ్రావణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ గంజాయి నిర్మూలన చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ తుయిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థిర మరియు మొబైల్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక ఇంటెలిజెన్స్ ఆధారంగా ఈ దాడి జరిగిందని, మొత్తం 16 మందిని అరెస్టు చేసి, 320 కిలోల గంజాయి, ఒక ఆటో, మూడు బైకులు మరియు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌డీపీఓ ఎం. శ్రావణి, కె కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు , ఎస్ఐ నారాయణరావు మరియు సిబ్బందిని ప్రశంసిస్తూ నగదు బహుమతులు అందజేశారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ): మారుమూల,గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడించారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాల్ద గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు.డిచ్ పల్లి మండలం



ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూరు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పాల్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు,పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు,సోక్ పిట్స్,అంగన్వాడి భవనాలు, పశువుల కొట్టాలు,కోళ్లఫారాలు,గొర్రెల షెడ్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతోందని వివరించారు. పేదల సంక్షేమం,పల్లెల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని,ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు.బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని,పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా అర్హులకు కేటాయిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని,మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు,ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు,క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు.రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా,రైతు బీమా,కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు,ఎరువులు,విత్తనాల పంపిణీ చేస్తున్నామని అన్నారు.సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని,అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని,తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు,పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు.గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని,వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు.కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థతో పాటు సాదా బైనామా,పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు.హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.కాగా,ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్దిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్,మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని



వివరించారు.కాగా,లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ,గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డీఆర్డీఓ సాయాగౌడ్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్,స్థానిక అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారం పనుల జాతర కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అంగన్వాడి,మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన

# గ్రామాల్లో పనుల జాతరతో ప్రగతి పరుగులు..

షాద్ నగర్,ఆగస్టు 22)నేటి శుభోదయ):గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి పథంలో పరుగులు పెట్టనున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం గల సంస్థల చైర్మన్





వీర్లపల్లి శంకర్ అన్నారు.జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా ఫరూక్ నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనుల జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.శుక్రవారం ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడి,మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా సామూహిక ఇంకుడు గుంతను ప్రారంభించారు.అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను,వందరోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని,నిధుల ఆటంకాలు ఎన్ని ఎదురైన వాటన్నింటిని అధిగమిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.గత పాలకులు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు.బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు.కమిషన్ల కోసం కాలేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత ప్రమాణాలను పట్టించుకోలేదని,అందువల్లే అనిత కాలంలోనే ప్రాజెక్టు కుంగిందని,కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టదని,చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



## వినాయక నగర్ రెడ్డి సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ నం 360 ఆధ్వర్యంలో

### ఘనంగా రాజ బహదూర్ వెంకట్ రాంరెడ్డి జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22 (నేటి శుభోదయ): రాజా బహదూర్ వెంకట్ రాంరెడ్డి 156 వ జయంతి వేడుకలను శుక్రవారం వినాయక నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసి క్యూటర్ నరసింహారెడ్డి,నిజామాబాద్ జిల్లా సిపి సాయి చైతన్య,ఎసిపి రాజా వెంకట్ రెడ్డి,రెడ్డి సంఘ సభ్యులు మాట్లాడుతూ వెంకట్ రాంరెడ్డి జీవితం అందరికి ఆదర్శం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం తాజా మాజీ అధ్యక్షులు గాదరి సంజీవ్ రెడ్డి,గుడిపల్లి నాగిరెడ్డి,కార్యదర్శి నవీన్ రెడ్డి,కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,లీగల్ అడ్వయిజర్ సుభాష్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జగన్ కి సిగ్గు లేదు : ప్రియాంక దండి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 ): వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి సిగ్గు లేదని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి విమర్శించారు. మా నాయకుడు స్వర్గీయ వై ఎస్ రాజశేఖరరెడ్డి జీవితాంతం బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడితే, ఆయనకు జన్మించిన జగన్ బీజేపీతో అంటకాగుతున్నాడని, వై ఎస్ ఆర్ ఆత్మ గోషిస్తోందని ఆమె అన్నారు. రాష్ట్రంలో టీడీపీ మీద ఓంటి కాలు మీద లేచే వైసీపీ కేంద్రంలో టీడీపీ ఉన్న ఏన్ డి ఎ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తారని ఆమె ప్రశ్నించారు, ప్రెస్ మీట్ లో వైసీపీ నాయకుడు శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ వైసీపీ స్టాండ్ స్పష్టం చేసారని. స్టీల్ ప్లాంట్ విషయం తేల్చండి, ప్రత్యేక హోదా ఇవ్వండి, విభజన హామీలు అమలు చేయండి మద్దతు ఇస్తాను అని రాష్ట్ర ప్రయోజనాల దృశ్య కండిషనల్ మద్దతు తెలిపిన రాష్ట్ర ప్రజలు అభినందించేవారని,బీజేపీ కుట్రలో భాగంగా ఓటు చోరీతో ఆంధ్రప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చిందని తెలిసిన. సిగ్గు లేకుండ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వాడు, తమ సామజికవర్గం వాడైన ఆయనకి కాకుండ ఏన్ డి ఏ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపడంతో జగన్ వై ఎస్ ఆర్ పేరుకి మచ్చ తీసుకువచ్చారని, వైసీపీ లో ఉన్న వై ఎస్ ఆర్ అభిమానులు ఒక్కసారి ఆలోచించాలని, జగన్ నిర్ణయాల వల్ల వై ఎస్ ఆర్ ఆత్మ క్షోభిస్తుంటే ఇంక అదే పార్టీలో ఉంటారా అని ప్రియాంక ప్రశ్నించారు.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోలీస్ కమిషనర్

### ప్రాజెక్టుపై సందర్శకుల తాకిడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 22(నేటి శుభోదయ): తేది: 21-8-2025 నాడు సాయంత్రం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపిఎస్.,పోచంపాడు గ్రామం లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ యొక్క వివరాలు ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది,ప్రాజెక్ట్ గేట్లు ఓపెన్ చేసే అవకాశం ఉన్నదున గోదావరి పరివాహక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది.కావున ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అలాగే పశువుల కాపర్లు,గొర్ల కాపరులు,చేపలు పట్టేవారు,రైతులు,సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేయడం జరిగింది. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700సంప్రదించాలని తెలియజేశారు.ఇట్టి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుపై పర్యటకుల సందడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని,వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వై.వెంకటేశ్వర రెడ్డి,ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి,మెండోరా ఎస్సై జె.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## అందరివాడు మనందరి అన్నయ్య కు జన్మదిన శుభాకాంక్షలు

### మెగాస్టార్ చిరంజీవి గారిని కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్





విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు: 22): తెలుగు చిత్ర పరిశ్రమలో అపూర్వ నటుడుగా వెలుగొందుతూ బ్లడ్ బ్యాంకు,ఐ బ్యాంకు స్థాపించి ప్రజలకు సేవలందించిన మహానటుడు, రాజకీయ రంగంలోనూ సమాజానికి మార్గదర్శకతతో ఎల్లప్పుడూ ప్రేరణగా ఉంటూ, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి నేడు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అందరివాడు మనందరి అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి స్వయంగా కలసి వారికి ప్రేమపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది అని ఈ సందర్భంగా సి.ఎం రమేష్ పేర్కొన్నారు.మన చిరంజీవి భగవంతుడు నిండు నూరేళ్ళు ఇవ్వాలని ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి,సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని శ్రీ ఆంజనేయ స్వామి వారు ఆశీస్సులుతో సంపూర్ణ ఆయుష్షుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకున్నారు.

## వెండికొండ సిద్దేశ్వరుడికి రుద్రాభిషేకం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ దంపతులు.







రాజేంద్రనగర్,ఆగస్టు 22 (నేటి శుభోదయం: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రాఖ్యాతిఘాంచిన అతి పురాతన ఆలయంగా పేరుగాంచిన శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయంలో గురువారం మాస శివరాత్రి నీ పురస్కరించుకొని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయాన్ని సందర్శించి రుద్రాభిషేకం నిర్వహించారు.శేఖర్ కుటుంబ సభ్యులతో పరమశివుడికి అభిషేకం నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు.అనంతరం అర్చకులు ప్రవీణ్ కుమార్ ఇతర అర్చకులు శేఖర్ యాదవ్ కుటుంబానికి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మాస శివరాత్రి రోజున శివయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించే అదృష్టం లభించినందుకు ధన్యతగా భావిస్తున్నట్లు శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.వెండికొండ సిద్దేశ్వర జాతర అనంతరం మాస శివరాత్రి రోజున జరిగే పూజ కార్యక్రమంలో పరమశివుడికి అభిషేకం నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించే అదృష్టం తనకు లభించినందుకు అదికూడా కుటుంభంతోకలసి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అయన ఆనందం వ్యక్తం చేశారు.

### కేశంపేటలో గణేశ్ పండుగ ఏర్పాట్లపై శాంతి

## సమన్వయ సమావేశం






కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గణేశ్ పండుగ సందర్భంగా మండల నిర్వాహకులు మరియు కమ్యూనిటీ పెద్దలతో శాంతి, సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేశంపేట సిఐ నరహరి, ఎఎఇ సాయి, ఎంఆర్ఓ అజం అలీ, ఎంపిడిఓ - యంపిఓ కిష్టయ్య, ఎస్ఐ రాజ్‌కుమార్ పాల్గొని, పండుగలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సూచనలు అందించారు.

### భద్రతా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా

సిసిటివి కెమెరాల ఏర్పాటు, రోడ్లను దిగ్బంధించకుండా ట్రాఫిక్ సజావుగా కొనసాగించటం, అనుమతించదగిన డెసిబెల్స్‌లోనే ధ్వనిని ఉపయోగించడం (డిజె వినియోగం నిషేధం), శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించడం, క్రమశిక్షణను పాటిస్తూ స్వచ్ఛంద సేవకుల వ్యవస్థను ఏర్పాటు చేయడం, వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు,

### ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక శ్రద్ధ

వంటి సూచనలు అధికారులచే ఇచ్చారు.గతంలో చోటుచేసుకున్న లోపాలపై నిర్వాహకుల నుండి అభిప్రాయాలు సేకరించగా, ఈసారి మరింత సమన్వయంతో పండుగ నిర్వహణకు హామీ ఇచ్చారు. సమావేశంలో సుమారు 110 మంది నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక శాఖకు వినతి పత్రం అందజేసిన సిసిఆర్ బృందం

### ప్రజల్లో పోరాట పటిమ పెరగాలి -ఏసీబీ నాగేశ్వరరావు

### అవినీతిని ప్రశ్నించాలి మెరుగైన సమాజం కోసం - ఏసీబీ



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 ): విశాఖపట్నం ఓల్డ్ డైరీ ఫార్మ్ అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ సిటిజెన్ రైట్స్ బృందం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సూచి బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రతి కార్యాలయంలో బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రజలకు అవగాహన ఏర్పడుతుందని, అవినీతి చేసే అధికారి కి భయం పుడుతుందని తెలిపారు. ఎసిబి నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి మీ వినతిని ప్రణాళిక బద్ధం చేస్తామని అవినీతిన నిర్మూలించడానికి తమ కార్యాలయం ఇరవై నాలుగు గంటలు పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజల్లో నైతిక బాధ్యత పెరగాలని లంచం అడిగిన అధికారుల్ని నిలదీసే హక్కు ప్రజలకు ఉందని ఆయన తెలిపారు. దేశ ప్రగతికి ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని లంచం ఇవ్వడం కూడా నేరమని గుర్తు చేశారు. సిసిఆర్ చేస్తున్న సేవలను అభినందించారు. అవినీతి నిరోధక శాఖ కార్యచరణ పై సోషల్ మీడియా వేదికగా యువతని మరింత చైతన్యం కల్పించాల్సిన ఆస్కారం ఉంటుందని, పోస్టర్ల ద్వారా, సోషల్ మీడియా గుర్తింపు (ఇన్ఫ్లుయెన్సర్స్) పొందిన వ్యక్తులు ద్వారా ఏసీబీ కార్యాచరణలను మరింత అవగాహన పరచవచ్చని సిసిఆర్ బృందం విలువైన సలహాలను, సూచనలను తెలియపరిచింది. కార్యక్రమంలో సిసిఆర్ బృందం బేవర శ్రీనివాస్ ,జామి శివాజీ ,జి కన్నారావు మధు వెంకటరమణ, నాగల రాజేష్, బలివాడ కన్నబాబు, అప్పలరాజు, పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఎలక్ట్రీషియన్ లేబర్ ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ



రాజేంద్రనగర్,ఆగస్టు22 (నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పనిచేస్తున్న ఎలక్ట్రిషన్ లేబర్ ఐడి కార్డుల పంపిణి ప్రక్రియను ప్రారంభించారు.శంషాబాద్ ఎలక్ట్రిషన్ అధ్యక్షుడు చిన్న గండు భాస్కర్ సమక్షంలో ప్రారంభమైన ఈ ప్రక్రియను అయనస్వయంగా దగ్గరుండి అందరూ లేబర్ కార్డు తీసుకోవాలని కోరారు.ఎలక్ట్రిషన్ విభాగంలో పనిచేస్తున్న వారి అందరికీ లేబర్ కార్డు ఉపయోగించుకోవడానికి ఈ కార్డులు ఏంతగానో దోహదపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కోనమొల్ల సంజీవ,కె.బ్రహ్మం, అంకిత, డీఏంటిఎల్ఎన్ జి ఓ రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్,కొల్లూరు హరికృష్ణ,ఫ్లేబోటమీ,శంషాబాద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### నీట్ పీజీ ఫలితాల్లో మాధవధారకు చెందిన

## పూజారి యోగితకు 696వ ర్యాంక్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 ) మాధవధార నీట్ పీజీ -2025 ఫలితాల్లో మాధవధారకు చెందిన పూజారి యోగిత జాతీయ స్థాయిలో 696వ ర్యాంక్ కైవసం చేసుకుంది. ఈమె మంగళగిరి ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది.యోగిత తండ్రి పూజారి పోలినాయుడు కాంట్రాక్టర్ గా,తల్లి విజయ గృహిణి గా ఉన్నారు.జాతీయ స్థాయి ఫలితాల్లో యోగిత ఉత్తమ ర్యాంక్ సాదించడం పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమెకు అభినందనలు తెలిపారు.వైద్య రంగంలో శస్త్రచికిత్స శాఖలను కొనసాగించాలనుకుంటున్నానని యోగిత తెలిపారు.యోగిత విశాఖలో సెయింట్ జోసెఫ్స్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి,చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసారు.

### వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా

## వైసీపీ కార్పొరేటర్లు నిరసన




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు , నల్ల వస్త్రాలు ధరించి జీవీఎంసీ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీటింగ్ హాలుకు వెళ్ళి మేయర్ పోడియం వద్ద బయటాయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ , పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు , మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు అక్కరమణి పద్మ - రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, అక్కరమని రోహిణి, కటారి అనిల్ కుమార్, మొల్లి లక్ష్మీ, నక్కిల లక్ష్మి , సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ , బర్కత్ అలీ, కె.వి. శశికళ, గులిగిందల లావణ్య, పి.వి. సురేష్, బల్లా లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు (చందు) ,భూపతి రాజు సుజాత, మాడపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి.షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు

### పాతబస్తీ ఐటిఐలో రోబోటిక్స్ కోర్సుల్లో ప్రవేశాలకు 28వ తేదీ వరకు అవకాశం: ప్రిన్సిపాల్ ఎన్. రేణుక




రాజేంద్రనగర్ నేటి శుభోదయ : అధునాతన సాంకేతికత తో కూడిన విద్యను అందిపుచ్చుకుంటే ఉద్యోగం సాధించుకువడం తో పాటు ఉపాధి రంగాల స్థాపనకు దోహద పడుతాయని పాతబస్తీ తాడ్ బన్ వద్ద గల ఐటీఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ ఎన్. రేణుక అన్నారు. అందు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐలతో ఏటిసి లను స్థాపించి పేద విద్యార్థులకు ఆధునాతన సాంకేతిక విద్యను చేరువ చేసేందుకు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాతబస్తీ ఐటిఐ మరియు ఏటీసీలో పదవ తరగతి ఉత్తీరులైన విద్యార్థులకు పలు వృత్తి, ఉపాధి విద్య కోర్సులతో పాటు పారిశ్రామిక రోబోటిక్స్ మరియు డిజిటల్ తాయారీ సాంకేతిక నిపునత్వం కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ మెమో, బదిలీ సర్టిఫికెట్, బోనఫైడ్, ఆధార్ కార్డు, ఒక పాస్పోర్టు సైజ్ ఫోటోతో నేరుగా ఐటిఐకి వచ్చి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె. చెప్పారు. ఈనెల 28వ తేదీ వరకు టాటా టెక్నాలజీన్ సంయుక్త ఒప్పందం మేరకు ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యాన్ పాక్చరింగ్ టెక్నిషియన్ కోర్సులో చేరడానికి అవకాశం కలిస్తున్నట్లు తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ డిజైనింగ్ టెక్నిషియన్, సిఎన్ సి మిషన్ టెక్నాషియన్, వర్చువల్ అనాలైసియ అండ్ డిజైనర్ - ఎఫ్ఎమ్ (ఫినిట్ ఎల్మెట్ మెథడ్), మ్యాన్యుక్చరింగ్ ప్రాసెన్ కంట్రోల్ అండ్ ఆటోమెటిక్ టెక్నిషియన్, ఎలక్ట్రికల్ వెహికల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాగే రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషన్ మెకానిక్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫిట్టర్, మచినిస్ట్, మోటర్ వెహికల్ మెకానిక్, ప్లంబర్, వెల్డర్, కుట్టు టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు ఆమె ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ ఉత్తీర్ణులై ఉండాలని, ఏటీసీలో కోర్సు పూర్తి చేసుకునే విద్యార్థులకు భారత ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు టాటా సంస్థ ఉద్యోగ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఏడాదీ, రెండేళ్ల కాల పరిమితి గల పై కోర్సులతో చేరే మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్. రేణుక కోరారు.

## రైతులకు సరిపోయేంత యూరియా సప్లై చేయాలి

### జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి



మంథని, ఆగస్టు-22 (నేటి శుభోదయ): మంథని పట్టణంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథనిలో రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి యూరియా సమస్యలను గురించి చెప్పడం జరిగింది. రైతన్నలు రోజంతా లైన్లో లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియా కూడా అందించనటువంటి దౌర్భాగ్యకరమైన స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్ కు తగ్గట్టుగా సప్లై చేస్తా ఉంటే తెలంగాణలో మాత్రం యూరియా అడ్డదారి పడుతుందని చిన్న,సన్నకారు రైతుల పొలాలు ఎండబెడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం తరహా లోనే యూరియా కోసం రైతన్నలు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఈ కాంగ్రెస్ హయాంలో పునారావృతం అవుతున్నాయని వాపోయారు. అధికారులు మాత్రం ఇంత జరుగుతున్నా రైతులకు యూరియా సరిపడా అందిస్తున్నామని అబద్ధాలుచెప్పడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వెంటనే అక్రమ యూరియా సరఫరాలు ఆపేసి చిన్న, సన్న కారు రైతన్నలకు వ్యవసాయానికి ఎంత యూరియో అవసరమో అంత యూరియా ఎలాంటి కోతలు లేకుండా సప్లై చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో రానున్న కాలంలో వ్యవసాయ సంబంధిత కార్యాలయాలను , వ్యవసాయ సహకార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ, ఆ ఇంటి మల్లేష్ ,బూడిద తిరుపతి ,కోరబోయిన మల్లికార్జున్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, దూడపాక రోజా, మాచిడి శ్రీధర్ ,పట్టణ కోశాధికారి వోడ్నాల శ్రీనివాస్ , నాయకులు వోజ్జల మురళీకృష్ణ ,గుడ్ల గురువేష్ తదితరులు పాల్గొన్నారు.

## 700 మంది విభిన్న ప్రతిభావంతులకు వందకు పైగా క్రీడల పోటీలు

## జె సి ఐ ఆధ్వర్యంలో నేడు స్పెషల్ ఒలింపిక్స్






విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 22 విభిన్న ప్రతిభావంతులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు జేసిఐ వైజాగ్ నడుం బిగించింది. విశాఖ పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్స్ వేదికగా శనివారం నాడు ఉత్తరాంధ్ర జిల్లాల్లోని సుమారు 50 పాఠశాలలకు చెందిన 700 మంది విభిన్న ప్రతిభావంతులు ఈ స్పెషల్ ఒలింపిక్స్ లో పాల్గొనున్నారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జెసిఐ వైజాగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. చరిష్మా, జోన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ బొట్టా తో కలిసి ఆమె కార్యక్రమం వివరాలను తెలియజేశారు. మానసిక, శారీరక, అంధ, బదిరి వైకల్యం కలిగిన విభిన్న ప్రతిభావంతులకు రన్నింగ్, షాట్ పుట్, జావలిన్ త్రో, సాఫ్ట్బాల్ వంటి 100కు పైగా క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల నిర్వహణకు నిష్ణాతులైన రాష్ట్రస్థాయి కోచ్ లు సేవలు అందించనున్నారు. గత 20 ఏళ్లగా నిర్వహిస్తున్న స్పెషల్ ఒలింపిక్స్ కు విశేష స్పందన లభిస్తుందని వారు పేర్కొన్నారు. స్పెషల్ ఒలిపిక్స్ లో తమ నైపుణ్యాన్ని చాటిన పలువురు జాతీయ స్థాయి ఒలిపిక్స్లో గుర్తింపు పొందడం, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారు మెరుగ్గా రాణించటం వంటి విజయాలకు వేదిక ఈ స్పెషల్ ఒలిపిక్స్ అని వారు అభివర్ణించారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు ఈ బృహత్తర కార్యక్రమానికి సహకార అందిస్తున్నాయని వారు పేర్కొన్నారు. 8 -12, 12- 20, 20 కి పైబడి వయస్సు కలిగిన విభిన్న ప్రతిభావంతులను మూడు ప్రధాన గ్రూపులుగా విభజించి ఈ పోటీలో నిర్వహిస్తామన్నారు. పోటీల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, విజేతలకు ట్రోఫీల బహూకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంకబ్రత బగచ్చి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి. వి. మాధవ్ తదితర ప్రముఖులు అతిథులుగా విచ్చేసి విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందిస్తారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620